Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 | సంచిక : 02 | పేజీలు 8 | వెల : 5 | మంగళవారం 17 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనులు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

| | |
|---|---|
| | బ్లాక్ & వైట్ పేజి |
| బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/- | బ్యాక్ పేజి : 20,000/- |
| ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/- | ఇన్నర్ పేజి : 20,000/- |
| ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/- | ఫ్రంట్ పేజి : 30,000/- |

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

# పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తా



## విశాఖపట్నంలో వైసీపీ నేతల భూములు కబ్జా

## ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తాం

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**విశాఖపట్నం:** వైసీపీ నేతలు పులివెందుల రాజకీయం చేస్తే.. తోక కట్ చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. విశాఖపట్నంలో వైసీపీ నేతలు భూములు కొట్టేశారని ఆరోపించారు. ఎవరైనా భూముల జోలికి వస్తే...వెన్నులో భయం వచ్చేలా చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. గతజగన్ ప్రభుత్వంలో తీసుకువచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేశామని గుర్తుచేశారు.వైసీపీ నేతల మాటలను విశాఖ వాసులు నమ్మలేదని..మొన్నటి ఎన్నికల్లో ఫ్యాన్ పార్టీనిని ఘోరంగా ఓడించారని చెప్పారు. విశాఖకు కూటమి ప్రభుత్వం రుణపడి ఉందని...ఎంత చేసిన తక్కువే అనిపిస్తోందని అన్నారు. ముంబాయికి ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని ఉద్ఘాటించారు. సోమవారం విశాఖపట్నంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు. రాష్ట్రం అంతా ఒక ఎత్తు...విశాఖ ఒక ఎత్తు అని తెలిపారు. తాను మెచ్చిన నగరం విశాఖ...మంచి వాళ్లు ఎక్కువగా ఉన్న నగరం విశాఖ అని అభివర్ణించారు. ఒక కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టీడీపీనేనని ఉద్ఘాటించారు. ఎత్తిన జెండా దించకుండా..ఎంతోమంది కార్యకర్తలు మనకు ఉన్నారని ప్రశంసించారు. మనది రాజకీయ బంధం కాదు.. కుటుంబ బంధం..కార్యకర్తల గౌరవాన్ని పెంపొందిస్తానని అన్నారు. టీడీపీ కార్యకర్తలు చాలా పవర్ ఫుల్‌గా ఉంటారని చెప్పారు. కార్యకర్తలకు అలక వస్తే.. కాడి వదిలేస్తారు..కానీ ఏ పార్టీలోకి వెళ్లరని కొనియాడారు. ఇక పార్టీ కార్యకర్తలు అలిగే పరిస్థితిని తాను ఎప్పుడూ రానివ్వనని మాటిచ్చారు. ఎన్నికల ముందు మనం ఎన్నో హామీలు ఇచ్చాం..మనం మీద నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చారని.. దీంతో ఢిల్లీలో కూడా మన పరపతి పెరిగిందని చెప్పారు. ఉమ్మడి జిల్లా టీడీపీ కార్యకర్తలు అందరూ సమీక్షకు వచ్చారని అన్నారు. తెలంగాణలో తలసరి ఆదాయం ఎక్కువగా రావడానికి కారణం టీడీపీనేనని తెలిపారు.భోగాపురం ఎయిర్‌పోర్టు రెడీ అవుతోందని..త్వరలోనే విశాఖలో మెట్రో వస్తుందని ప్రకటించారు. గూగుల్ డేటా హబ్‌గా విశాఖ కానుందని చెప్పారు. అనకాపల్లి జిల్లాలో మిట్టల్ స్టీల్ ఎ÷-లాంటు వస్తోందన్నారు. స్టీల్ ప్లాంట్లను కాపాడింది ఎన్డీయే ప్రభుత్వమేనని... ఇటీవల ఆర్థిక ప్యాకేజీ కూడా వచ్చిందని పేర్కొన్నారు. 'విశాఖపై అభిమానంతో ఎన్నో చేస్తున్నాం...అభివృద్ధిలో రాజీ పడను. రైల్వేజోన్‌కి భూమి కేటాయించాం.. పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. అసెంబ్లీలో అమరావతికి మద్దతు ఇచ్చి...మూడు రాజధానులు అన్నారు. అమరావతిని స్మశానంతో పోల్చారు. విశాఖను టూరిజం హబ్‌గా చేస్తాం...ఆకాశమే హద్దుగా విశాఖను అభివృద్ధి చేస్తాం. పాఠశాలలు తెరిచే లోపు...తల్లికి వందనం ఇస్తామని చెప్పాం, మాట నిలబెట్టుకున్నాం. ఎంతమంది పిల్లలు ఉన్నా..తల్లికి వందనం ఇచ్చాం. ఈ విషయాన్ని కాలర్ ఎత్తుకొని కార్యకర్తలు చెప్పాలి.అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో కూడా ఏపీ లాంటి సంక్షేమ అభివృద్ధి పథకాలు లేవు. డీఎస్సీ నోటిఫికేష్ ఇచ్చాం. వైసీపీ హయాంలో ఒక టీచర్ ఉద్యోగం ఇవ్వలేదు. దీపం పథకాన్ని నేనే ప్రారంభించాను..ఇప్పుడు ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. రోడ్డు మీద గుంత లేకుండా మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోవాలి. ఆగస్టు 15 నుంచి ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తాం. రైతులకు మాట ఇచ్చిన ప్రకారం రూ.21 వేలు ఇస్తాం. రాష్ట్రంలో ఉన్న భూతాన్ని రాజకీయ సమాధి చేశాం. 2019 ఎన్నికల ముందు నన్ను మోసం చేశారు' అని సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'జగన్ మీడియాలో బాబాయ్‌కి గుండెపోటు అని అసత్య ప్రచారం చేశారు. ఆ రోజు నేను దోషులను జైల్లో పెట్టి ఉంటే...మనం అప్పుడు ఓడిపోయే వాళ్లం కాదు. బాబాయ్ హత్యపై... నాటకాల రాయుడు నాటకాలు ఆడాడు. నారాసుర రక్త చరిత్ర అని అన్నాడు. కోడి కత్తి, గులక రాయి డ్రామాలు ఆడారు..మొన్నే ఆయన ఇంటి దగ్గర అగ్నిప్రమాదం డ్రామా ఆడారు. పొదలిలోకి వెళ్లాడు.. అక్కడ రైతులను రెచ్చగొట్టారు..ఎదురొస్తే...తొక్కిస్తామని ప్లకార్డ్స్ ప్రదర్శించారు. నా వద్ద...మీ రౌడీయిజం చెల్లదు.. నేను ప్రజాస్వామ్య బద్ధంగా వెళ్తాను. గంజాయి , డ్రగ్స్‌కి రాష్ట్రంలో చోటు లేదు. రౌడీలకు వత్తాసు పలికితే కఠిన చర్యలు. నేను రాజకీయ పోరాటం చేశాను..నాకు ఎవరి మీద కక్ష లేదు, రాష్ట్ర అభివృద్ధి ముఖ్యం..ఎవరు తప్పు చేసినా వదిలే ప్రసక్తి లేదు. వాట్సాప్ గవర్నెన్స్‌కి శ్రీకారం చుట్టాం. ఏపీ రోడ్లను బ్రహ్మాండంగా తయారు చేసే బాధ్యత నాది..పోర్టు, ఎయిర్ పోర్టులను అభివృద్ధి చేస్తాం. ఈ నెల 21 అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి. ఇంకా టైమ్ ఉంది..యోగా ప్రాక్టీస్ చేయండి..5 లక్షల మందికి టీ షర్ట్స్ ఇస్తున్నాం.




2 లో

# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

## విశాఖ యోగా దినోత్సవంతో గిన్నిస్ రికార్డు

## విశాక బీచ్‌లో యోగా ఏర్పాట్లు పరిశీలన

## అధికారులకు పలు సూచనలు చేసిన బాబు

సరికొత్త రికార్డ్ సృష్టించ బోతున్నామని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం



# మోడీపై నమ్మకంతోనే మూడుసార్లు విజయం

## భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**రాజమహేంద్రవరం:** ప్రజలు తమపై నమ్మకంతో కేంద్రంలో మూడుసార్లు ఎన్డీయే కూటమిని గెలిపించారని భాజపా రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. మోడీ అంటే ఓ నమ్మకమని అన్నారు. అవినీతి రహిత పాలన అందిచిన ఘనత మోడీదేనని అన్నారు. ప్రభుత్వ సుపరిపాలన, పేదల సంక్షేమంపై రాజమహేంద్రవరంలో ఆమె సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. '2047 నాటికి మనం 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని చేరుకోవాలి. ప్రధాని మోదీ ఏ పథకం చేపట్టినా పేదలను కేంద్ర బిందువుగా చేసుకుని కార్యక్రమాలు చేపడతారు. గతంలో కేవలం ఏడు కోట్ల మంది మాత్రమే బ్యాంకింగ్ రంగానికి దగ్గరగా ఉండేవారు. ప్రస్తుతం 52 కోట్ల మందికి సేవలు అందుతున్నాయి. దేశవ్యాప్తంగా 15 కోట్ల మందికి జలజీవన్ మిషన్ కింద మంచినీటి సరఫరా జరుగుతోంది. 12 కోట్ల మందికి మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాం' అని పురందేశ్వరి తెలిపారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన అందిస్తోందని అన్నారు.



# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి




విశాఖపట్నం: యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని సీఎం చంద్రబాబు అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విశాఖలో ఈ నెల 21న నిర్వహించబోతున్న యోగా దినోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. యోగా దినోత్సవ ఏర్పాట్లపై స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు సీఎంకు వివరించారు. భద్రత ఏర్పాట్లపై డీజీపీ హరీశ్‌గుప్తా వివరించారు. అనంతరం చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తర్వాత అతిపెద్ద యోగా కార్యక్రమం చేపడుతున్నాం. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డులకు ఎక్కేలా ఏర్పాట్లు పర్యవేక్షించాలి. సెక్రటేరియట్ యూనిట్ సిబ్బంది పర్యవేక్షణ ఏర్పాట్లు చేయాలి. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని ఏర్పాటు చేస్తే జవాబుదారీతనం ఉండదు. సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పని చేయాలి. యోగా నిర్వహణలో కొత్త రికార్డు సృష్టించబోతున్నాం. దాదాపు 3.4 లక్షల మందికి ఒకే ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నాం‘ అని చంద్రబాబు అన్నారు. అంతకుముందు యోగా కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను సీఎం పరిశీలించారు. ఆర్కే బీచ్ వద్దకు వెళ్లి జిల్లా అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వీఐపీల భద్రత తదితర అంశాలపై అధికారులు సీఎంకు వివరించారు. విశాఖపట్నం నగరంలో నిర్వహించే యోగా కార్యక్రమంతో సరికొత్త రికార్డ్ సృష్టించ బోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. బీచ్ రోడ్ నుంచి రుషికొండ వరకూ ఏర్పాట్లు ఎలా జరుగుతున్నాయో అధికారులను అడిగి ముఖ్యమంత్రి తెలుసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను సీఎంకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేశ్, ఐపీఎస్ అధికారులు వివరించారు. అనంతరం ఆంధ్ర యూనివర్సిటీలో మంత్రుల కమిటీ, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం
నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. సెక్రటేరియట్ యూనిట్‌గా సిబ్బంది పర్యవేక్షణపై ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో ఇతర సిబ్బందిని నియమిస్తే జవాబుదారీ ఉండదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.
సెక్రటేరియట్ సిబ్బంది, పోలీసులు సమన్వయంతో పనిచేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్‌లోకి యోగా కార్యక్రమం ఎక్కేలా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో నిరంతర శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని అన్నారు. దాదాపు 3.4 లక్షల మంది ఒకే చోట యోగా చేయడానికి ఏర్పాట్లు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. విశాఖలో ఐదు లక్షల మందితో యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక్కచోటే మూడు లక్షల మందితో యోగా చేసేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. ఏపీవ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా డేలో పాల్గొంటారని చెప్పారు. యోగా డేలో నేవీ 11 యుద్ధ నౌకలను ప్రదర్శిస్తోందని ముఖ్యమంత్రి వివరించారు. ఒక చారిత్రక కార్యక్రమానికి విశాఖపట్నం వేదిక అవుతోందని అన్నారు. 11ఏళ్ల యోగా డేకు విశాఖ అనువైన ప్రదేశమని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ’ప్రశాంతతకు, పాజిటివ్ యాటిట్యూడ్‌కు నిలయం విశాఖపట్నం. ఇక్కడి ప్రజలకు ఒక పిలుపునిస్తే దాన్ని పాటిస్తారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం విశాఖలో చేయాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ కోరారు. విశాఖపట్నం యోగాకు అనువైన ప్రదేశం. యోగ అందరి జీవితాల్లో భాగం కావాలి. ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు యోగా ద్వారా తగ్గుతాయి. యోగా అనేది వారసత్వ సంపద.. ప్రజల భవిష్యత్తు కోసం చేస్తున్న పెద్ద ఈవెంట్ ఇది. అందరూ అన్నివర్గాల ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతున్నాం. యోగా ప్రివెంటివ్ హెల్త్‌కి బాగా ఉపయోగపడుతుంది. యోగా ద్వారా మన కోసం మనం సమయం కేటాయించాలి. యోగాకి చదువు అక్కరలేదు కామన్‌సెన్స్ ఉంటే సరిపోతుంది. హెల్తీ వెల్తీ హ్యాపీ సొసైటీ కోసం పనిచేస్తున్నాం. ప్రధానమంత్రి నరేంద్రమోదీ యోగా ఎక్కువగా ప్రమోట్ చేస్తున్నారు. ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ మా లక్ష్యం’ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ’విశాఖపట్నం ఒక ప్రాంతంలోని 3.5 లక్షల మంది.. విశాఖ అంతట కలిపి 5 లక్షల మంది పాల్గొంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది పాల్గొంటున్నారు. యోగా ద్వారా గిన్నిస్ రికార్డుతో పాటుగా సుమారుగా 22 రికార్డులు నమోదు చేయబోతున్నాం. వర్షం వస్తే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేశాం. ప్రస్తుతం వర్షం వచ్చేందుకు ఆస్కారం లేదు. సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నేచురోపతి అండ్ యోగా చేయాలని ఆలోచన చేస్తున్నానీ. సమర్థవంతంగా, నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. ప్రజలు, ప్రజా ప్రతినిధులు భాగస్వాములు కావాలి. ఈ కార్యక్రమం తదనంతరం కూడా యోగాని కొనసాగిస్తాం’ అని సీఎం చంద్రబాబు వెల్లడించారు.
అంతకుముందు విశాఖ చేరుకున్న సీఎం చంద్రబాబుకు పలువురు రాష్ట్ర మంత్రులు కందుల దుర్గేశ్, వంగలపూడి అనిత, గుమ్మిడి సంధ్యారాణి, డోలా బాలవీరాంజనేయస్వామి, కొండపల్లి శ్రీనివాస్, కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు.

# బీఆర్ఎస్ వందేళ్ల విధ్వంసం



సీఎం వరకు ఏ పదవి రావాలన్నా రైతులకు అండగా నిలవాల్సిందేనని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలో రైతులే రాజులని అన్నారు. 18 నెలలుగా ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వీధి నాటకాలు ఆడుతున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీలకే సరిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్టాన్ని అప్పుల కుప్పగా మార్చింది. బీఆర్ఎస్ చేసిన విధ్వంసం వందేల్లు కోలుకోలేనిది. రైతు రుణమాఫీపై మాట నిలబెట్టుకున్నాం. గత పాలకులు వరి వేస్తే ఉరి అన్నారు. మేం వడ్లు పండించిన రైతులకు 500 బోనస్ ఇస్తున్నాం. రైతును రాజును చేయడమే కాదు..వ్యవసాయాన్ని పండుగ చేస్తామన్నారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నాం. మద్దతు ధరతో ధాన్యం కొంటున్నాం. సన్న వడ్లతో పేదల కడుపు నింపుతున్నాం. దేశంలో వరి పండించడంలో తెలంగాణ మొదటి స్థానంలో ఉంది. సర్పంచ్ లకు గత ప్రభుత్వమే బకాయి పడింది. గత ప్రభుత్వ బకాయిలు చెల్లిస్తున్నాం . రైతుల కోసం ఇప్పటి వరకు లక్ష కోట్లు ఖర్చు చేశామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రైతు భరోసా,రుణమాఫీ, రైతుల సమస్యలు,సన్నవడ్ల బోనస్ పై రైతులను అడిగి తెలుసుకున్నారు . ఈ సందర్భంగా సన్న బియ్యం,రైతు భరోసా,బోనస్ పై ఆనందం వ్యక్తం చేశారు. ఇవాళే రైతు భరోసా నిధుల విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఎకరాల వారీగా కాకుండా అర్హులైన వారందరికీ ఒకేసారి రైతుభరోసా ఇస్తామన్నారు. ‘ 1 కోటి 49 లక్షల 35 వేల ఎకరాలకు రైతు భరోసా నిధులు వేస్తాం. పరిమితి లేకుండా అర్హులైన ప్రతిరైతుకు రైతుభరోసా ఇస్తున్నాం. ఎన్నికరాలు ఉన్నా అన్ని భూములకు సాయం అందజేస్తాం. 9 రోజుల్లోనే అందరికీ రైతుభరోసా పూర్తి చేస్తాం‘ అని భట్టి తెలిపారు. కాంగ్రెస్ కు వ్యవసాయానికి విడదీయరాని సంబంధం ఉందన్నారు. రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నాను. హైదరాబాద్ రాజేంద్రనగర్ లోని అగ్రి వర్శిటీలో రైతు నేస్తం ప్రారంభం సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ అంటేనే రుణమాఫీ,మద్దతు ధర, బోనస్,. కాంగ్రెస్ అంటేనే ఉచిత కరెంట్. కాంగ్రెస్ కు రైతులకు విడదీయరాని సంబంధం ఉంది. 1034 వేదికల్లో రైతు నేస్తం ప్రోగ్రాం. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలు చేశాం. అధికారంలోకి రాగానే రైతుల రుణమాఫీ చేశాం. రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశాం. సన్న వడ్లకు బోనస్ ఇస్తున్నాం.
గత బీఆర్ఎస్ ప్రభుత్వం పంట నష్టపోతే రైతులకు పరిహారం ఇవ్వలేదు. ఐదేళ్లలో రైతుల కోసం మూడున్నర లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. ఆర్థిక పరమైన ఇబ్బందులున్నా
ఒక్క పథకాన్ని ఆపలేదు. సీఎం రేవంత్ రైతు భరోసా నిధులు ఇక్కడి నుంచే రిలీజ్ చేస్తారు. ఎన్ని ఎకరాలున్నా వ్యవసాయ
యోగ్యమైన భూములకు పూర్తి స్థాయిలో రైతు భరోసా ఇస్తామన్నారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. 9 రోజుల్లో ప్రతి రైతులందరి ఖాతాలో డబ్బులు పడతాయని చెప్పారు.

# ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాలు వచ్చేసాయ్..



హైదరాబాద్: ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలను అధికారులు సోమవారం విడుదల చేశారు. ఈ ఫలితాల్లో ఫస్టియర్ 67.4శాతం, సెకండియర్‌లో 50.82శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. ఫస్టియర్‌లో బాలికలు 73.88శాతం, బాలురు 61.75శాతం మంది పాసయ్యారు. ఇక సెకండియర్‌లో బాలికలు 54.47శాతం, బాలురు 48.54శాతం మంది పాసయ్యారు. మే 22 నుంచి 29 వరకు ఇంటర్ అడ్వాన్స్‌డ్ పరీక్షలను నిర్వహించగా, 4,13,880 మంది మంది పరీక్షలు రాశారు. ఈ సారి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల్లో ఉత్తీర్ణత పెరిగింది. ఫస్టియర్, సెకండియర్ రెండింటిలోనూ ఉత్తీర్ణత శాతం పెరగడం గమనార్హం. ఈ సారి ఫస్టియర్లో 67.4శాతం ఉత్తీర్ణత నమోదయ్యింది. 2024లో 63.86శాతం, 2023లో 62.58శాతం విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్‌లో ఈ సారి 50.82 శాతం పాసైతే.. 2024లో 43.77 శాతం, 2023లో 46.06 శాతం పాసయ్యారు. కోర్సుల వారిగా ఉత్తీర్ణత వివరాలను పరిశీలిస్తే ఎంపీసీలోనే అత్యధికులు పాసయ్యారు. ఎంపీసీ కోర్సులో ఫస్టియర్‌లో 78.26, సెకండియర్‌లో 59.06శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీపీ ఫస్టియర్‌లో 71.2శాతం, సెకండియర్ లో 54.5శాతం చొప్పున పాసయ్యారు. సీఈసీ ఫస్టియర్‌లో 37.72, సెకండియర్‌లో 38.02శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు.

# అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాదం

**రమేశ్ బయటపడ్డ ఘటనపై తాజాగా మరో వీడియో**

**విమాన ప్రమాదం నుంచి లేచి నడచుకుంటూ వస్తున్న దృశ్యం**

న్యూఢిల్లీ: ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురి చేసిన అహ్మదాబాద్ ఎయిరిండియా ప్రమాదం ఘటనలో మరో కొత్త వీడియో బయటకొచ్చింది. జూన్ 12న జరిగిన ఈ విమాన ప్రమాదంలో బతికి బయటపడ్డ ఏకైక వ్యక్తి విశ్వస్ కుమార్ రమేష్ క్రాష్ సైట్ నుంచి బయటకు నడుస్తున్నట్లు మరో కొత్త వీడియో వెలుగులోకి వచ్చింది. మెడికల్ కాలేజీ హాస్టల్ ఆవరణ నుంచి బయటకు వెళుతుండగా అతని వెనుక ఉన్న క్రాష్ సైట్ నుంచి దట్టమైన పొగలు ఎగిసిపడుతున్నాయి. రమేష్ వైట్ టీ షర్టులో నడుస్తూ ఎడమ చేతిలో ఫోన్ పట్టుకుని ఉన్నట్లు ఈ వీడియోలో కనిపిస్తోంది. అతడి వెనకాల అగ్ని పర్వతంలా మండుతోన్న విమాన ప్రమాద దృశ్యాలు కనిపిస్తున్నాయి. దట్టమైన నల్లటి పొగ కమ్ముకోవడంతో పాటు చాలా మంది గందరగోళంతో పరుగెడుతూ కనిపిస్తున్నారు. ఇంతకు ముందు విమాన ప్రమాదం జరిగిన 33 సెకన్లకే ఓ వీడియో వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఆ వీడియోలో రమేష్ గాయాలతో రక్తం కారుతూ నడుస్తూ కనిపించాడు. జూన్ 12న అహ్మదాబాద్ సర్దార్ వల్లభభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయ సమీపంలోని మేఘాని ప్రాంతంలో చెట్టును ఢీకొని ఎయిర్ ఇండియా విమానం కుప్పకూలిన సంగతి తెలిసిందే. 230 మంది ప్రయాణికులు, ఇద్దరు పైలెట్లు, 10 సిబ్బంది మొత్తం 242 మందితో గురువారం మధ్యాహ్నం ఎయిర్ ఇండియా బోయింగ్ విమానం అహ్మదాబాద్ నుంచి లండన్ బయలుదేరింది. ఎయిర్ పోర్టు నుంచి టేకాఫ్ అయిన ఐదు నిమిషాల్లోనే విమానాశ్రయం సమీపంలోని చెట్టును ఢీకొని జనవాసాల్లో కుప్పకూలింది. ఈ ప్రమాదంలో విమానంలో ఉన్న 241 మంది చనిపోయారు. పైలెట్లు, విమాన సిబ్బంది, ప్రయాణికులు అంతా సజీవ దహనమయ్యారు. అయితే మెడికల్ కాజేసీ హాస్టల్ పై పడటంతో మరింత మంది మృతి చెందారు. లండన్‌కు బయలుదేరిన కొద్దిసేపటికే విమానం కూలిపోవడంతో 242 మందిలో 241 మంది మరణించారు. విమానంలోని 11ఎ సీటులో కూర్చున్న రమేష్ ఒక్కడే ప్రాణాలతో బయటపడ్డాడు. అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం నుంచి అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్‌కుమార్ రమేశ్. ప్రమాదం అనంతరం ఆయన నడచుకుంటూ అంబులెన్స్ ఎక్కిన దృశ్యాలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయనకు సంబంధించి మరో వీడియో బయటికొచ్చింది. అందులో ఆయన ప్రమాద స్థలం నుంచి నడుచుకుంటూ వస్తోన్న దృశ్యాలు ఉన్నాయి. విమానం నివాస సముదాయాల మధ్య బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనంపై కూలగానే స్థానికులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. కొందరు ప్రమాదం గురించి పోలీసులకు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించారు. అదే సమయంలో తెలుపు రంగు టీషర్ట్ ధరించిన ఓ వ్యక్తి చేతిలో మొబైల్ ఫోన్ పట్టుకుని ప్రమాదం జరిగిన ప్రదేశం నుంచి రోడ్డుపైకి రావడం గమనించారు. ఆయనను చూసి తొలుత వారు షాక్ అయ్యారు. ఆ తర్వాత శరీరంపై గాయాలు చూసి వెంటనే అక్కడి నుంచి తీసుకెళ్లారు. అనంతరం ఆ వ్యక్తి.. ప్రమాదానికి గురైన విమానంలోని ప్రయాణికుడు విశ్వాస్ కుమార్ రమేశ్ అని తెలిసింది. ఘటనాస్థలం నుంచి ఆయన బయటకు వస్తుండగా వెనుక విమానం కాలిపోయిన దృశ్యాలు ఈ వీడియోలో కన్పించగా.. ప్రమాదం కారణంగా అక్కడ భారీ ఎత్తున పొగ అలుముకుంది. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్..గుజరాత్‌లోని తన కుటుంబాన్ని కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటులో ఆయన కూర్చున్నారు. విమానం కూలగానే తన సీటు విరిగి కింద పడిపోయిందని.. అందుకే విమానంలో చెలరేగిన మంటలు తనకు అంటుకోలేదని ఇటీవల తెలిపారు. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నట్టు.. శిథిలాల నుంచి మెల్లగా నడుచు కుంటూ బయటకు వచ్చానని అన్నారు.

# కాళేశ్వరంతో ఏమాత్రం ఉపయోగం లేదు



**హైదరాబాద్:** కాళేశ్వరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి ఉపయోగం కన్నా నష్టం ఎక్కువగా కలిగించిందని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలంగాణలోని పాలక పార్టీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు. దీనిపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఈ మేరకు నివేదిక ఇచ్చిందని వెల్లడించారు. ఈ ప్రాజెక్ట్ ఫీజిబిలిటీ లేనిదిగా బీజేపీ గతంలోనే చెప్పిందని, ఇప్పుడు కూడా సీబీఐ విచారణ కోరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు సీబీఐ విచారణపై మొహం మార్చుకుందని వ్యాఖ్యానించారు. అలాగే బీసీ గణనపై మాట్లాడుతూ, దేశ స్వాతంత్రం తర్వాత తొలిసారి బీసీ జనాభా సేకరణ జరుగుతోందని పేర్కొన్నారు. జనగణనలో వ్యక్తిగత సమాచారం గోప్యంగా ఉంటుందని స్పష్టం చేశారు. మోదీ 11 ఏళ్ల పాలనపై బీజేపీ
చేపట్టిన కార్యక్రమాలకు ప్రజలు విశేషంగా స్పందిస్తున్నారని తెలిపారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం సమయం తీసుకుంటోందని చెప్పారు. ఇప్పటికే ఎన్నికలు ఆలస్యం అయ్యాయని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో జరగాలే కానీ తూతూ మంత్రంగా కాకూడదని హితవు పలికారు. అన్ని స్థానాల్లో బీజేపీ స్వతంత్రంగా పోటీ చేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై హైకోర్టులో బీజేపీ పిటిషన్ వేసిందని, అది పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం సీబీఐకి కేసు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తమ ఫోన్లను ట్యాప్ చేశారన్నది హైకోర్టుకు ఇచ్చిన ప్రభుత్వ నివేదికలో కూడా ఉందని వెల్లడించారు. అలాగే గోదావరి జలాల విషయంపై రాష్ట్రాల మధ్య సంప్రదింపులు జరిపి పరిష్కారం వెతుకుతామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. రెండు ప్రభుత్వాలు కలిసి చర్చించుకోవాలన్నది ఆయన అభిప్రాయం. రెండు రాష్ట్రాల ప్రజలు ‘మనవారే‘ అనే భావనతో కలిసి పనిచేయాలన్నారు. కేసీఆర్ గతంలో ‘బేసిన్లు లేవు, భేషజాలు లేవు‘ అని అన్నారని, ఇప్పుడు మాత్రం ఆయనే మౌనంగా ఉన్నారని విమర్శించారు. మూడు టీఎంసీలు పోతున్నా, కేసీఆర్ తన ఫార్మ్‌హౌస్‌లో నిద్రిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి డ్రామాలు ఆడుతున్నాయని, ప్రజలు ఈ రెండు
పార్టీలను తిరస్కరించారని అన్నారు. ఇక కేసీఆర్ ప్రభుత్వం గతంలో మెడికల్
కాలేజీల కోసం దరఖాస్తు చేయలేదని, మౌలిక వసతుల లోపం కారణంగా కేంద్ర ప్రభుత్వం తిరస్కరించిందని కిషన్ రెడ్డి తెలిపారు. కొత్త ప్రభుత్వంపైనా ఇదే పరిస్థితి కొనసాగుతోందని విమర్శించారు. ఇక తాజాగా రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. ఆయన పార్టీ కార్యకర్త. పార్టీ కోసం త్యాగాలు చేసిన వ్యక్తి అని పేర్కొన్నారు. అయినా, ఆయన చెప్పిన మాటలపై పార్టీ లోపల చర్చిస్తామని చెప్పారు. చివరిగా హింస ద్వారా మార్పు రాదని, ఆయుధాలను వదిలి పెట్టి శాంతి మార్గాన్ని అనుసరించాలని మావోలను కోరారు. ప్రజాస్వామ్యంలో మార్పు హింసతో కాదు, చర్చతో సాధ్యమవుతుందని అన్నారు.

# కోర్టులో నలుగురు ఎమ్మెల్యేలు పిల్



హైదరాబాద్: తెలంగాణ హైకోర్టులో నలుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, రాజేశ్‌రెడ్డి, అనిరుద్‌రెడ్డి, మురళినాయక్‌లు పిల్ దాఖలు చేశారు. శేరిలింగంపల్లి మండలం ఖాజాగూడలోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందంటూ ఎమ్మెల్యేలు పిల్ వేశారు. ఈ పిటీషన్‌పై సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ వాదనలు వినిపించారు. ఖాజాగూడలోని సర్వే నెం.119, 122లో ఉన్న 27.18 ఎకరాల భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించారని న్యాయవాది కోర్టుకు వివరించారు. సర్వే నెంబర్‌ని మార్చి పోరంబోకు భూమిని ఆక్రమించారని పిల్‌లో ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 2023లో రంగారెడ్డి కలెక్టర్ నిరభ్యంతర పత్రం జారీ చేయడంతో జీహెచ్‌ఎంసీ భవన నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని న్యాయవాది తెలిపారు. ప్రస్తుతం ఆ స్థలంలో 8 టవర్లలో ఒక్కో దాంట్లో 47 అంతస్థులు నిర్మిస్తున్నారని న్యాయవాది చెప్పారు. ఖాజాగూడ చెరువు ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు ఉన్నాయని చిక్కుడు ప్రభాకర్ న్యాయస్థానానికి వివరించారు. ఓ ప్రైవేట్ పాఠశాలకు 150మీటర్ల పరిధిలోనే రెడీమిక్స్ ప్లాంట్ ఏర్పాటు చేశారని న్యాయవాది తెలిపారు. దీనివల్ల పర్యావరణం కాలుష్యమై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఆక్రమణకు గురైన భూమిని స్వాధీనం చేసుకునేలా తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదేశించాలని న్యాయస్థానాన్ని ఎమ్మెల్యేలు కోరారు. ఈ భూమికి సంబంధించి సీఎస్, ప్రతివాదులకు మరోసారి వినతిపత్రం ఇవ్వాలని పిటీషనర్లను సీజే ధర్మాసనం ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు హైకోర్టు వాయిదా వేసింది.

# జీహెచ్‌ఎంసీ కార్యాలయం వద్ద హైటెన్షన్

**హైదరాబాద్:** నగరంలోని జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది. బల్దియా కార్యాలయం ముందు బీజేఎ ఆందోళనకు దిగింది. నగర సమస్యలపై అధికారులను నిలదీసేందుకు కమలం నేతలు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. వీధిదీపాలు, రోడ్ల సమస్యతో పాటు డివిజన్‌లోని సమస్యలు పరిష్కరించాలంటూ బీజేపీ నిరసనకు దిగింది. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కమిషనర్ ఛాంబర్‌లోకి వెళ్లేందుకు యత్నించిన కార్పొరేటర్లు, బీజేపీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, బీజేపీ కార్పొరేటర్లకు మధ్య వాగ్వాదం చెలరేగింది. రామ్‌నగర్ కార్పొరేటర్లు గోడలు దూకి లోపలికి వెళ్లేందుకు యత్నించారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు , బీజేపీ నేతలకు మధ్య తోపులాట జరిగింది. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చిన బీజేపీ కార్పొరేటర్లను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో జీహెచ్‌ఎంసీ ఆఫీస్ గేట్ ముందు కూర్చుని బీజేపీ నేతలు ఆందోళన చేస్తున్నారు. హైదరాబాద్‌లో వీధి దీపాలు, రోడ్లు సరిగా లేకపోవడం, నాలాల పూడిక తీయకపోవడం వంటి అనేక సమస్యలు నగర వాసులను
వెంటాడుతున్నాయని, తక్షణమే ఆ సమస్యలను పరిష్కరించాలంటూ పెద్ద ఎత్తున బీజేపీ నేతలు జీహెచ్‌ఎంసీ కార్యాలయం ముందు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను చెప్పేందుకు వస్తే గేట్లు మూసేసి రాకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నిస్తున్నారు. విశ్వనగరంగా చెబుతున్న హైదరాబాద్ ఇప్పుడు వీధి దీపాలు లేక అంధకారంలో ఉందన్నారు. వీధిదీపాలు లేని కారణంగా గల్లీల్లో, కాలనీల్లో గంజాయికి అడ్డాలుగా మారాయని తెలిపారు. యువత పక్కదారి పడుతోందని, మద్యం సేవించి మహిళలను ఇబ్బందిపెట్టే పరిస్థితి ఉందన్నారు. హైదరాబాద్‌లోనే ఇలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా పరిస్థితి ఎలా ఉందో అంటూ ఆ పార్టీ నేతలు నిలదీశారు.

# పబ్‌లపై ఎస్‌వోటీ పోలీసుల దాడులు

## ఇద్దరికి గంజాయి పాజిటివ్



హైదరాబాద్: తెలంగాణను డ్రగ్ రహిత రాష్ట్రంగా మార్చడమే లక్ష్యంగా పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. తాజాగా కోకాపేట్‌లోని పబ్‌లో అకస్మాత్తుగా తనిఖీలు చేపట్టారు ఎస్వోటీ పోలీసులు. డ్రగ్స్, గంజాయి వాడుతున్నట్లు సమాచారంతో ఎస్ఓటీ, నార్సింగి పోలీసులు సంయుక్తంగా పబ్‌లలో దాడులు నిర్వహించారు. కోకాపేటలోని రాబిట్ హోల్, మై క్యాప్స్, గండిపేటలోని టస్కా పబ్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో అనుమానితులకు డ్రగ్స్ డిటెక్షన్ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. దీంతో నార్సింగ్ పోలీసులు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇటీవల గచ్చిబౌలిలోని పలు పబ్బులపై కూడా ఎస్ఓటీ పోలీసులు దాడులు చేసిన విషయం తెలిసిందే. ఎస్ఎల్ఎన్ టెర్మినల్ మాల్‌లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. క్లబ్ రోగ్, ఫ్రాట్ హౌస్ పబ్‌లో దాడులు జరిపిన ఎస్‌వోటీ పోలీసులు.. డ్రగ్స్ టెస్ట్‌లు నిర్వహించారు. ఈ క్రమంలో మొత్తం నలుగురికి గంజాయి పాజిటివ్ అని నిర్ధారణ అయ్యింది. గంజాయి పాజిటివ్ వచ్చిన వారిలో ఫ్రాట్ హౌస్ పబ్ డీజే ప్లేయర్ శివ కూడా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే మాదాపూర్, కొండాపూర్‌లో పలు పబ్‌లపై జరిపిన దాడుల్లోనూ డ్రగ్స్ టెస్టులు నిర్వహించగా.. ఇద్దరికి గంజాయి పాజిటివ్ అని తేలింది. మాదాపూర్ అఖాన్ పబ్‌లో ఒకరికి, కొండాపూర్ ఏ19 పబ్‌లో మరొకరికి గంజాయ్ పాజిటివ్ అని తేలడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. ఇక.. తెలంగాణను డ్రగ్స్ భూతం పట్టిపీడిస్తోంది. డ్రగ్స్‌తో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు ఎప్పటికప్పుడు హెచ్చరికలు చేస్తున్నప్పటికీ యువత మాత్రం డ్రగ్స్ బారి నుంచి బయటకురాని పరిస్థితి. డ్రగ్స్ ఊబిలో చిక్కుకుని విలువైన జీవితాన్ని, భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తోంది యువత. మరోవైపు విద్యార్థులు, యువతే లక్ష్యంగా డ్రగ్స్ మాఫియా ఈ దందాను నిర్వహిస్తోంది. సామాన్యుల నుంచి సెలబ్రెటీల వరకు కూడా డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడుతున్న సందర్భాలు ఎన్నో. సెలబ్రెటీలను కూడా వదలకుండా పోలీసులు పట్టుకుంటున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్లు, పబ్‌లు, హెటల్స్‌లలో తరచూ దాడులు చేస్తూ డ్రగ్స్ మాఫియా ఆగడాలను అరికట్టేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. అయినప్పటికీ ఎక్కడో చోట డ్రగ్స్, గంజాయి సరఫరా కొనసాగుతూనే ఉంది.

Postal Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం దినపత్రిక

# సంపాదకీయం

## ఇరాన్ యుద్ధంతో చమురు ధరలపై ప్రభావం

ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య మొదలైన యుద్ధం తీవ్ర రూపం దాలుస్తుండటంతో చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ఇక ఈ పోరు ఇతర గల్ఫ్ దేశాలకు కూడా వ్యాపిస్తే మాత్రం ప్రపంచ ఇంధనానికి జీవనాడి లాంటి హర్మ్యాజ్ జలసంధి మూతపడే ప్రమాదం ఉంది. కేవలం కొన్ని కిలోమీటర్ల వెడల్పున్న ఈ ప్రదేశం నుంచి ప్రపంచం వాడే చమురులో ఐదో వంతు రవాణా అవుతుందంటే దాని ప్రాముఖ్యత అర్థం చేసుకోవచ్చు. అరేబియా సముద్రంలో ఒమన్‌కు చెందిన ముసాండం ద్వీపకల్పం-ఇరాన్ మధ్య ఉన్న అత్యంత ఇరుకైన జలసంధి ఇది. దీనిలో ఓ చోట అత్యంత ఇరుకుగా కేవలం 33 కిలోమీటర్లు మాత్రమే ఉంటుంది. ఇరు దేశాలు ఇందులో అత్యధిక భాగం తమదే అని చెబుతున్నాయి. దీనిలో రెండు షిప్పింగ్ లేన్లు ఉన్నాయి.ఇందులో వెరీలార్జ్ క్రూడ్ క్యారియర్లు సులువుగా ప్రయాణించగలుగుతాయి. దీనిలో ఒమన్ తీరం నుంచి నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోకి ప్రవేశిస్తాయి. చమురును నింపుకొని ఇరాన్ సమీపం నుంచి హర్మ్యాజ్‌ను దాటి బయటకు వస్తాయి. పశ్చిమాసియాలో ఈ యుద్ధం వల్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సంక్షోభం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ముడి చమురు ధరలు పెరుగు తున్నాయి. ఈ ప్రభావం భారత చమురు మార్కెట్‌తో పాటు గ్యాస్ కంపెనీలపై ఆర్థికంగా ఒత్తిడి పడే అవకాశం ఉన్నది. ఐఐసీఐ సెక్యూరిటీస్ నివేదిక ప్రకారం.. ముడి చమురు ధర ప్రస్తుతం బ్యారెల్‌కు 73 డాలర్ల నుంచి 74 డాలర్ల వరకు ఉన్నది. అయినప్పటికీ.. చమురు మార్కెట్ కంపెనీల ఆదాయంపై ప్రభావితమవుతున్నది. అదే సమయంలో అప్‌స్ట్రీమ్ కంపెనీల ఆదాయం పెరిగే అవకాశాలు కనిపిస్తున్నది. అప్‌స్ట్రీమ్ కంపెనీలు చమురు, గ్యాస్ పరిశ్రమ ప్రారంభ భాగంలో పని చేస్తుంటాయి. భూమి నుంచి చమురు, గ్యాస్‌ను వెలికితీసే పక్రియ. ఇది గ్యాస్ కంపెనీలపై కూడా ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశాలున్నాయి. ఎల్ఎన్‌జీ ముడి చమురుకు సంబంధించింది. ముడి చమురు ధర పెరిగితే.. ఎల్ఎన్‌జీ ధర సైతం పెరుగు తుంది. చమురు ధరల్లో ఈ పెరుగుదల ఇప్పటికీ 2025 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పెరుగుదల కంటే తక్కువగా ఉందని పేర్కొంది. ప్రస్తుత పెరుగుదల గత నాలుగు సంవత్సరాల సగటు కంటే చాలా తక్కువగా ఉన్నది. ప్రస్తుతం, బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్‌కు దాదాపు 75 డాలర్లుగా ఉన్నది. ఇది 2026 ఆర్థిక సంవత్సరానికి విశ్లేషకుల అంచనా 68 డాలర్ల కంటే కంటే దాదాపు 6-7 డాలర్లు ఎక్కువ. అయినప్పటికీ, ముడి చమురు ధరలు 2022-25 సగటు కంటే 9డాలర్లు తక్కువగా.. 25 ఆర్థిక సంవత్సరం సగటు కంటే 4డాలర్లు తక్కువగా ఉన్నది. డిమాండ్ లేకపోవడం మార్కెట్‌ను ఆధిపత్యం చేస్తుంది. అయితే, ఇంధన కంపెనీ స్టాక్స్ హెచ్చుతగ్గులను చూస్తున్నాయి. ఇది ప్రపంచ అనిశ్చితుల మధ్య మార్కెట్ ఆందోళనలను ప్రతిబింబిస్తున్నది. దీని వెనుక కారణం హోర్ముజ్ జలసంధిలో తీవ్రమవుతున్న సంక్షోభం కారణం. హోర్ముజ్ జలసంధి ప్రపంచంలోని కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటి. ఎందుకంటే ఇది పర్షియన్ గల్ఫ్, ఒమన్ గల్ఫ్‌ను కలుపుతుంది. ప్రపంచంలోని చమురు రవాణాలో ఎక్కువ భాగం ఈ మార్గం గుండా వెళుతుంది. భారతదేశం చమురు దిగుమతుల్లో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ, ఎల్ఎన్‌జీ దిగుమతుల్లో సగానికిపైగా హోర్ముజ్ జలసంధి గుండా వెళతాయి. ఈ మార్గంలో ఏదైనా ఆటంకాలు ఎదురైతే.. భారత్ ఇతర వనరులు, మార్గాల కోసం వెతకాల్సిన అవసరం ఏర్పడుతుంది. భారత్ అవసరాలకు వాడే చమురులో 40 శాతం ఈ మార్గం నుంచే రవాణా అవుతోంది. ఇరాక్, సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్ నుంచి మనం దిగుమతి చేసుకొంటున్నాం. మన దేశం వినియోగించే ఇంధనంలో 90 శాతం వివిధ మార్కెట్ల నుంచి దిగుమతి చేసుకొంటున్నాం. ఈ క్రమంలో హర్మ్యాజ్ జలసంధి మూసుకుపోతే.. ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కోవడంతోపాటు.. రవాణా, బీమా ఖర్చులు గణనీయంగా పెరుగుతాయి. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్, ఎల్ఎన్‌జీ ధరలకు రెక్కలు రావడం ఖాయం. దీంతో భారత ప్రభుత్వ రంగంలోని చమురు సంస్థల ఆర్థిక పరిస్థితి మళ్లీ దారుణంగా మారుతుంది. ఈ నేపథ్యంలో జూన్ 13న కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్‌సింగ్ పురి మాట్లాడుతూ దేశీయ అవసరాలకు సరిపడా చమురు సరఫరా అవుతుందని భరోసా ఇచ్చారు. ఇప్పటికే వివిధ దేశాలతో మనకు ఉన్న చమురు ఒప్పందాలకు తోడు.. మనకు ఉన్న వ్యూహాత్మక నిల్వలు 74 రోజులకు సరిపోతాయి. ఇరాన్ ఎన్నడూ హర్మ్యాజ్ జలసంధిని మూయలేదు. వాస్తవానికి టెహ్రాన్ ఉత్పత్తి చేసే చమురులో 80శాతం చైనా కొనుగోలు చేస్తుంది. ఈ నేపథ్యంలో హర్మ్యాజ్‌ను మూస్తే.. దాని ఆర్థిక వ్యవస్థ మరింత దిగజారుతుంది. గతంలో ఇరాన్-ఇరాక్ యుద్ధం సమయంలో కూడా ఈ జలసంధి తెరిచే ఉంది. 1973లో ఈజిప్ట్-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో పశ్చిమదేశాలపై నాడు సౌదీ అరేబియా, దాని మద్దతుదారులు చమురు వ్యాపారం నిలిపేశారు. కాకపోతే ఇప్పుడు అలాంటి నిర్ణయాలు పెద్దగా ప్రభావం చూపకపోవచ్చు. కొంతకాలం కిందట వరకు అమెరికా అత్యధికంగా ఇంధనం దిగుమతి చేసుకొనేది.. ఇప్పుడు అది కూడా భారీ ఎత్తున చమురును ఎగుమతి చేస్తోంది. ఈ మార్గం నుంచి నిత్యం 2 కోట్ల పీపాల చమురు వివిధ దేశాలకు వెళుతుంది. ఇది మొత్తం ప్రపంచం వినియోగించే దానిలో ఐదో వంతుకు సమానం. సౌదీ, ఇరాన్, యూఏఈ, కువైట్, ఇరాక్‌ల నుంచి ఎగుమతి అవుతోంది. ఇక లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ రవాణాకు కూడా అత్యంత కీలకం. మూడింట ఒక వంతు ఎల్ఎన్‌జీ కూడా ఇక్కడి నుంచే వివిధ దేశాలకు చేరుతుంది. దీనిలో అత్యధికం ఖతార్ ఎగుమతి చేస్తుంది. ఈ జలసంధిలో ఏర్పడే ఏ అంతరాయమైనా ప్రపంచ వాణిజ్యాన్ని గజగజలాడిస్తుంది. దీన్ని గుర్తించిన అమెరికా బహ్రెయిన్‌లో తన ఫిఫ్త్ ఫ్లీట్ స్థావరాన్ని ఏర్పాటు చేసుకొంది. ఇక ఈ మార్గం నుంచి వచ్చే చమురు, ఎల్ఎన్‌జీ అత్యధికంగా భారత్, చైనా, దక్షిణ కొరియా, జపాన్ దేశాలకు ఎగుమతి అవుతోంది. 1980-88 వరకు జరిగిన ఇరాన్-ఇరాక్ యుద్ధం ప్రభావం జలసంధిపై పడింది. నాడు ఇరు దేశాలు పరస్పర ఎగుమతులను దెబ్బతీసేందుకు.. ట్యాంకర్లపై దాడులు చేసుకొన్నాయి. దీనిని ట్యాంకర్ వార్ అని కూడా అంటారు.

## వెన్నుపోటు పొడిచింది ఎవరో రాష్ట్ర ప్రజలకు తెలుసు..

### బిడ్డను ఇచ్చిన మామా యన్టీఆర్ ను అధికారం కోసం వెన్నుపోటు పొడిచింది చంద్రబాబు నాయుడు

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



మంత్రాలయం జూన్ 16 సోమవారం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి, వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డిఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు వెన్నుపోటు పొడిచింది ఎవరో అందరికీ తెలుసు అని,యన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వెన్నుపోటు పొడిచి,పార్టీని,అధికారంను లాక్కున్నది చంద్రబాబు కాదా ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ఎద్దేవా చేశారు.సోమవారం ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి గారి స్వగృహం నందు వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ వై ప్రదీప్ రెడ్డి ,నాలుగు మండలాల నాయకుల సమక్షంలో వెన్నుపోటుపై పుస్తకం ఆవిష్కరణ మరియు కరపత్రాలను ఎమ్మెల్యే శ్రీ వై బాలనాగిరెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు అంటేనే వెన్నుపోటు రాజకీయం,తన స్వప్రయోజనాల కోసం ఎన్డీయే కూటమితో ఒకసారి యుపిఎ కూటమితో మరోసారి జతకట్టి ప్రజలను వెన్నుపోటు పోడిచింది చాలని,ఈ కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి,తన రెడ్ బుక్ రాజ్యాంగం ప్రకారం రాష్ట్రంలో అశాంతి, అరాచకం,మహిళలు, బాలికలపై అఘాయిత్యాలు, అన్యాయం, అబద్ధాలతో చట్టాన్ని ఉల్లంఘించడంతో లా అండ్ ఆర్డర్ రాష్ట్రంలో క్షీణించిందని ఆయన ఆరోపించారు.అదే మన జగనన్న పరిపాలన కాలంలో ప్రజలందరికీ జగన్ అంటే నమ్మకం,భరోసా ఉండేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందివ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తం రెడ్డి, మంత్రాలయం,కోసిగి, పెద్ద కడుబూరు,కౌతాళం మండల కన్వీనర్లు బీమారెడ్డి,బెట్టనగౌడ, రాంమోహన్ రెడ్డి,ప్రహ్లాద చార్,నియోజకవర్గ
బిసి సెల్ అధ్యక్షులు యన్ నాగరాజు, నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎకాంబ రెడ్డి,మాబ్ సాబ్,రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రటరీ రఘురాం, గజేంద్ర రెడ్డి,మాజీ
ఆర్లబండ సహాకార సంఘం అధ్యక్షులు మహాంతేష్ స్వామి,కామన్ దొడ్డి నరసింహులు,దొడ్డి నర్సన్న, యంపిపి అమరేష్,బుజ్జి స్వామి, రాజశేఖర రెడ్డి,శివరాం రెడ్డి,బసిరెడ్డి, మల్లికార్జున గౌడ్,తుమ్మిగనూరు ఈరన్న,చూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## కస్తూర్బా బాలికల పాఠశాలకు బుట్టా ఫౌండేషన్ నుండి కంప్యూటర్, ప్రింటర్ విరాళం

కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి



ఎమ్మిగనూరు, జూన్ 16: సోమవారం పట్టణంలోని మైనారిటీ కాలనీలో గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలకు బుట్టా ఫౌండేషన్ వారు కంప్యూటర్ మరియు ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు విద్యకు అవసరం ఉందన్న అంశాన్ని గుర్తించి, ఫౌండేషన్ తరఫున ఈ సహాయాన్ని అందించారని నిర్వాహకులు తెలిపారు.గతంలో పాఠశాలను సందర్శించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ విద్యార్థుల నుండి కంప్యూటర్ అవసరంపై వచ్చిన అభ్యర్థనను గుర్తుచేసుకుని, తన సతీమణి బుట్టా సాహితి గారితో కలిసి ఈ రోజు పాఠశాల ప్రిన్సిపాల్ గారికి పరికరాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో బుట్టా ఫౌండేషన్ మేనేజర్ చరిత, నాయకులు సయ్యద్ చాంద్, కరీమ్ తదితరులు పాల్గొన్నారు.పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు సాయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బుట్టా ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.


## బేతంచెర్ల మండల వ్యవసాయ అధికారిగా విజయ కుమార్ రెడ్డి

బేతంచర్ల :ఉత్తేజిత ప్రతినిధి:

బేతంచర్ల మండల వ్యవసాయ అధికారిగా విజయ కుమార్ రెడ్డి,సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.బదిలీల్లోభాగంగా గూడూరులో విధులు నిర్వహించిన విజయకుమార్ రెడ్డి, బేతంచర్లకు ఏఓగా వచ్చారు.బేతంచెర్ల లో పనిచేసిన ఏవోకిరణ్ కుమార్,ఎమ్మిగనూరు కు బదిలీపై వెళ్లిపోయారు.బేతంచర్ల ఏవోగా బాధ్యతలు స్వీకరించిన విజయ కుమార్ రెడ్డి,కి ఏఈఓ మహమ్మద్,ప్రజ్ఞ,అగ్రికల్చర్ ఆఫీసు సిబ్బంది పుష్ప గుచ్చములు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు.



## 'తల్లికివందనం'లో వైకాపా వారికే ఎక్కువ లబ్ధి...!?




గత రెండు మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా 'తల్లికివందనం'పైనే చర్చ జరుగుతోంది. సామాన్య ప్రజలతో పాటు, అధికార, అనధికార, రాజకీయవర్గాలు ఈ పథకంపై చర్చించుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం తమ ఎన్నికల వాగ్ధానమైన 'తల్లికివందనం' పథకం ద్వారా చదువుకునే ప్రతి విద్యార్థికి రూ.15వేలను వారి తల్లి ఎకౌంట్‌లో వేసింది. ఎవరూ ఊహించని విధంగా ఈ పథకం అమలు కావడం..అన్నివర్గాలను ఆశ్చర్యంలో ముంచెత్తింది. అసలు ప్రభుత్వం ఎలా ఇన్నివేల కోట్లు తెచ్చింది అనే దానిపై రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతుండగా, ప్రజల్లో మాత్రం ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుందనే దానిపై ఆనందంగా చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష వైకాపా మాత్రం 'తల్లికివందనం'పై విమర్శలు, ఆరోపణలు గుప్పిస్తోంది. అయితే..వారి విమర్శలను పట్టించుకునే నాథుడే లేడు. వాస్తవానికి ఈ పథకం ద్వారా వైకాపాను అభిమానించేవారికే ఎక్కువ లబ్ధి కలిగిందనే సమాచారం వస్తోంది. 'తల్లికివందనం' ద్వారా లబ్ధిపొందిన వారిలో వైకాపా కార్యకర్తలు, వారి సానుభూతిపరులే ఎక్కువ ఉన్నారని టిడిపి వర్గాలు అనధికారికంగా అంటున్నాయి. ఇప్పుడు ఈ పథకం ద్వారా లబ్ధిపొందిన వారంతా వైకాపాకు ఓటు వేసేవారే..! ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు వైకాపాను గట్టిగా సమర్థిస్తున్నాయి. గత ఎన్నికల్లో కూడా వారంతా వైకాపానే సమర్థించారు. వైకాపా ఘోరంగా ఓడిపోయినా..ఆ పార్టీకి 40శాతం ఓట్లు వచ్చాయంటే..పైన చెప్పిన వర్గాల వల్లే. ఇప్పుడు ఈ వర్గాలకే 'తల్లికివందనం' ద్వారా ఎక్కువ లబ్ధి కలిగిందనే వార్తలు వస్తున్నాయి. వాస్తవానికి 'తల్లికివందనం' పథకాన్ని గతంలో..జగన్ ప్రభుత్వం అమలు చేసిన అమ్మఒడి పథకాన్ని అనుసరించి అమలు చేశారు. గతంలో ఉన్న లబ్ధిదారుల లిస్టు తీసుకుని, ఆ లిస్టుల్లో ఉన్నవారందరికీ 'తల్లికివందనం' పథకాన్ని అమలు చేశారు. అప్పట్లో కుటుంబానికి ఒకరికి మాత్రమే ఇస్తే..ఇప్పుడు కుటుంబంలో ఎంత మంది ఉంటే అంతమందికి సొమ్ములు ఇచ్చేశారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు టిడిపి సానుభూతిపరులు, టిడిపి కార్యకర్తలు, మద్దతుదారులను ప్రభుత్వ పథకాల నుంచి బలవంతంగా గెంటేశారు. వైకాపాకు అనుకూలంగా ఉన్నవారు, వైకాపాకు ఓటేస్తారనుకునేవారికే అప్పట్లో జగన్ ప్రభుత్వం సంక్షేమపథకాలను ఇచ్చింది.ఇప్పుడు కూటమి ప్రభుత్వం గతంలో ఉన్నదాన్నే యథాతథంగా అమలు చేసింది. వాళ్లుపెట్టిన నిబంధనలే ఇప్పుడూ పెట్టింది. దాంతో..టిడిపి సానుభూతిపరులకు ఇప్పుడు 'తల్లికివందనం'లో పెద్దగా లబ్ధి చేకూరలేదు. కాగా టిడిపిని సమర్థించే వర్గాలన్నీ...మధ్యతరగతికి, ఎగువమధ్యతరగతికి, ఉన్నత తరగతికి చెందిన వారే ఉంటారు. వీరిలో చాలా మంది ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్లు ధాఖలు చేసి ఉంటారు. కొందరు లోన్ల కోసం, మరి కొందరు వాహనాల కోసం ఇన్‌కమ్ ట్యాక్స్ కట్టిఉంటారు. దీంతో..వీరందరూ లిస్టులోంచి బయటకు వెళ్లాల్సి వచ్చింది. తమ ప్రభుత్వం ఒక్క రోజే రూ.10వేల కోట్లు పంచిపెట్టినా..తమకు ఏమీ అందలేదనే బాధ కొందరిలో ఉంది. మొత్తం మీద 'తల్లికివందనం' రాష్ట్రంలో సంచలనమే సృష్టించిందని చెప్పాలి. అయితే.
.వైకాపా సానుభూతిపరులకు ఎక్కువ లబ్ధి చేకూరడంతో..వారు వచ్చే ఎన్నికల్లో వైకాపాకు దూరంగా జరుగుతారేమో చూడాలి. అయితే..అది జరిగే అవకాశాలు చాలా స్వల్పం. ఇప్పటికే వైకాపా ఎవడబ్బ సొమ్ము పంచారు..? అది ప్రజల సొమ్ము అంటూ..ప్రచారం చేస్తోంది. ఈ ప్రచారం వల్ల కొందరు లబ్ధిదారులు..ఎవరు ఉన్నా ఈ పథకాలు వస్తాయి...? ఓట్లుమాత్రం..మాకు ఇష్టమైన పార్టీకే వేసుకుంటామని చెబుతున్నారు. మొత్తం మీద..రూ.10వేల కోట్లు పంపకం ద్వారా..కూటమి ప్రభుత్వం రాజకీయంగా పెద్దగా లబ్ధి పొందలేదేమోనన్న అనుమానాలు టిడిపిని అభిమానించేవారిలో వ్యక్తం అవుతున్నాయి.

ఉత్తేజిత దినపత్రిక

## కూటమి చెడు పాలనపై "వెన్నుపోటు" పుస్తకాన్ని ఆవిష్కరించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జూన్ ,16 సోమవారం పట్టణంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ , రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్ సీనియర్ నాయకులు బిఆర్ బసిరెడ్డి కూటమి చెడు పాలనపై "వెన్నుపోటు" పుస్తకాన్ని ఆవిష్కరించారుశ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు ఏదీ' అని ప్రశ్నిస్తే రెడ్ బుక్ పరిపాలన చేస్తున్న సీఎం చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక అన్నారు. చంద్రబాబు ఏడాది పాలన అంతా మోసాలు,అరాచకాలే కనిపిస్తున్నాయ న్నారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి నిద్ర లేకుండా చేస్తామన్నారు. జగన్ అంటే నమ్మకం చంద్రబాబు అంటే మోసం అంటూ చంద్రబాబు ఏడాది పాలనలో అరాచకాలు, మోసాలను, మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సంవత్సరం పాలలో చేసిన పథకాల గురించి వివరిస్తూ "వెన్నుపోటు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## టిటిడి ప్రతిష్ట మరింత పెంచేలా ఢిల్లీ ఎస్వీ కళాశాల - శ్రీ బీఆర్ నాయుడు, టిటిడి ఛైర్మెన్



**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి,**

శ్రీ వేంకటేశ్వర కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా శ్రీ బీఆర్ నాయుడు ఎంపికటిటిడి ప్రతిష్టను మరింత పెంచేలా ఢిల్లీ శ్రీ వేంకటేశ్వర కళాశాలను రూపొందించాలని అధికారులను టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు కోరారు. తిరుపతి శ్రీ పద్మావతీ అతిథి గృహంలో టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావు, గవర్నంగ్ బాడీ సభ్యులతో సోమవారం 155వ గవర్నింగ్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్వీ కళాశాల గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా శ్రీ బీఆర్ నాయుడు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా గవర్నింగ్ బాడీ ఛైర్మెన్ గా ఎంపికైన టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడును గవర్నింగ్ బాడీ సభ్యులు అభినందించారు.ఢిల్లీలో ప్రతిష్టాత్మకంగా టిటిడి నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర కళాశాలలో అవసరమైన మౌళిక సదుపాయాల పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని టిటిడి ఛైర్మెన్ శ్రీ బీఆర్ నాయుడు సూచించారు. ఎస్వీ కళాశాలలో తెలుగు విద్యార్థులకు అడ్మిషన్ల కోటాలో ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తరాది వైపున ఉన్నటిటిడి ఆలయాలలో, ఢిల్లీలోని ఎస్వీ కళాశాలకు ఇంజనీరింగ్ పనులు చేపట్టేందుకు వీలుగా ప్రత్యేకంగా ఇంజనీరింగ్ ఈఈ విభాగాన్ని ఏర్పాటు చేయాలని టిటిడి ఈవో శ్రీ జె. శ్యామలరావుకు టిటిడి ఛైర్మెన్ సూచించారు. ఎస్వీ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ పోటీ పరీక్షలకు శిక్షణ ఇచ్చేలా ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థులకు ఉపాధికి అవకాశం ఉన్న వృత్తిపరమైన కోర్సులను ప్రవేశ పెట్టాలని సూచించారు. కళాశాలలో పారిశుద్ధ్యం, మరుగుదొడ్ల

నిర్వహణ, ఇంజనీరింగ్ మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. కాలం చెల్లిన భవనాల స్థానంలో భవనాల పునర్మానం, ఆడిటోరియం మరమ్మతులు, ఇప్పటి పరిస్థితులకు అనుగుణంగా నూతన టెక్నాలజీతో కళాశాల ప్రవేశంలో మరింత ఆకర్షణీయంగా ఉండేలా మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు. కళాశాలకు సంబంధించిన పలు అంశాలను ప్రిన్సిపాల్ డా. వర్జుల రవి టిటిడి ఛైర్మెన్, ఈవోల దృష్టికి తీసుకువచ్చారు. త్వరలో ఢిల్లీలో నిర్వహించనున్న గవర్నింగ్ బాడీ సమావేశం నాటికి కళాశాల అభివృద్ధి పనులపై పూర్తి స్థాయి నివేదికను తయారు చేయాలని అధికారులను ఛైర్మెన్ కోరారు.ఈ సమావేశంలో టిటిడి బోర్డు సభ్యులు డా. పనబాక

లక్ష్మి, శ్రీ ఎస్. నరేష్ కుమార్, ఎండోమెంట్ కమీషనర్ శ్రీ కె. రామచంద్ర మోహన్, ఎఫ్.ఏ అండ్ సీఏవో శ్రీ ఓ. బాలాజీ, సీఈ శ్రీ టివి సత్యనారాయణ, టిటిడి డీఈవో శ్రీ వెంకట సునీల్, పలువురు గవర్నింగ్ బాడీ ప్రతినిధులు, టిటిడి అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మిగనూరు జూన్ 16 తేదీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ కు తల్లికి వందనం సంక్షేమ పథకాలు అమలు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**




. ఎమ్మిగనూరు. జూన్ 16. సోమవారం ప్రభుత్వం నిర్లక్ష్యం ఉద్యమాలను ఉధృతం చేస్తాం అంగన్వాడీ యూనియన్ సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్మికులకు తల్లికి వందనం సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఎమ్మార్వో కార్యాలయం ముందు 300 మందితో ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బి గోవర్ధనమ్మ అర్బన్ కార్యదర్శి నాగలక్ష్మి సిఐటీయు మండల కార్యదర్శి బి రాముడు మాట్లాడుతూ అంగన్వాడ కార్మికులకు కేవలం 11,500 వేతనం వస్తున్నాయని హెల్పర్స్ కు కేవలం 7000 రూపాయలు వస్తున్నాయని వీరిని గత ప్రభుత్వం ఆన్లైన్లో సాఫ్ట్వేర్ లో ప్రభుత్వ ఉద్యోగులుగా ఫీడింగ్ చేసి నేడు ఎటువంటి సంక్షేమ పథకాలు రాకుండా గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం అంగన్వాడి కార్మికులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం కూటమి ప్రభుత్వం నిబంధన ఆవలి ప్రకారం 12 వేల రూపాయల పైన ఉంటే సంక్షేమ పథకాలు తల్లికి వందనం రేషన్ కార్డులు వర్తించవని సాక్షాత్తు సీఎం ఆదేశాలు ఉన్నప్పటికీ మన ప్రభుత్వ యంత్రాంగం అంగన్వాడీ కార్మికుల వేతనాలు కనబడవా అని ప్రశ్నించారు వీరిని ఉద్దేశపూర్వకంగా సంక్షేమ పథకాలు రాకుండా ప్రభుత్వ యంత్రాంగం శ్రామిక మహిళలను ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు సంబంధిత మంత్రులు తక్షణమే అంగన్వాడి వర్కర్స్ ఎల్పర్సులకు తల్లికి వందనం సంక్షేమ పథకాలు రేషన్ కార్డ్స్ ఇంటి పట్టాలు పెన్షన్స్ తదితర పథకాలను వర్కర్స్ కు హెల్పర్స్ కు వర్తింపజేయునట్లు మంత్రులు సీఎం గారు ఆదేశాలు జారీ చేయాలని అంగన్వాడీ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు పని ప్రారంభించే అంగన్వాడి యాప్లను రద్దు చేయాలని అన్ని యాపులు కలిపి ఒకే యాప్ చేయాలని అలాగే మే నెల పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని పనిచేయని సెల్ ఫోన్ లను మార్పు చేసి నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వాలని అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ ప్రభుత్వాన్ని కోరారు

న్యాయమైన సమస్యల పట్ల పరిష్కారం నిర్లక్ష్యం చేస్తే అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతం చేస్తామని తెలిపారు ఎమ్మార్వో ఆఫీసు నుండి సూపర్ సర్కిల్

ర్యాలీ చేస్తూ ఎమ్మార్వో గారికి డిమాండ్ల పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బి నీరజ తులసి లక్ష్మీదేవి మల్లేశ్వరి గ్రేస్ అమ్మ అత్తర్ భాను చిట్టెమ్మ రామలింగమ్మ యు ఎం నాగలక్ష్మి షమీం నాగేశ్వరమ్మ జయమ్మ సిఐటియు నాయకులు ఎం రాజు యు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా విభిన్న ప్రతిభా వంతునికి ఎమ్ పి లాడ్స్ ద్వారా హైడ్రాలిక్ నీ జాయింట్ విత్ కార్బన్ ఫైబర్ ఫూట్ 5 సీల్ లైనర్ ను అందజేసిన

**తిరుపతి ఉత్తేజిత ప్రతినిధి,జూన్ 16:**



ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా విభిన్న ప్రతిభావంతునికి ఎమ్ పి లాడ్స్ ద్వారా హైడ్రాలిక్ నీ జాయింట్ విత్ కార్బన్ ఫైబర్ ఫూట్ 5 సీల్ లైనర్ ను జాయింట్ కలెక్టర్. శుభం బన్సల్ తో కలసి జిల్లా కలెక్టర్. డా ఎస్ వెంకటేశ్వర్ అందజేశారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నందు శ్రీకాళహస్తి మండలం ఆంజనేయపురం గ్రామస్తుడైన సుబ్బారాయులు విభిన్న ప్రతిభావంతునికి ఎమ్ పి లాడ్స్ ద్వారా సుమారు 5 లక్షల 70 వేలు రూపాయలు. విలువైన సంగమేశ్వర హెల్త్ ఎయిడ్స్ అండ్ సర్జికల్ ఏజెన్సీ వారు తయారు చేసిన హైడ్రాలిక్ నీ జాయింట్ విత్ కార్బన్ ఫైబర్ ఫూట్ 5 సీల్ లైనర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి ఎమ్ అండ్ హెచ్ ఓ బాలకృష్ణ నాయక్, ప్రతిభా వంతుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సి ఆర్ అండ్ ఎమ్. ఓ జి. కె. రాజశేఖర్, సంగమేశ్వర హెల్త్ ఎయిడ్స్ అండ్ సర్జికల్ ఏజెన్సీ ప్రొపరైటర్ రాజు, ఇంజనీర్ చెంచల్ భారత్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

# అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు,సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి ఏఐటీయూసీ

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జూన్ 16 సోమవారం అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ కు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎమ్మిగనూర్ తాసిల్దార్ కార్యాలయం నందు డిప్యూటీ తాసిల్దార్ ఈ . వీరేంద్ర గౌడ్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ నాయకులు బసమ్మ నాగశిరోమని ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష , కార్యదర్శులు వీరేశ్ ,తిమ్మ గురుడు వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు రద్దు చేయడం తగదని చాలీచాలని జీతాలతో, అంగనవాడి సెంటర్ల నడుపుతున్నటువంటి హెల్పర్స్ అండ్ వర్కర్స్ కు అధికారంలో రాకముందు కూటమి ప్రభుత్వం అనేక వాగ్దానాలు ఇచ్చిందని, సమ్మె కాలంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని నమ్మబలికి గద్దెనెక్కిన తరువాత తల్లికి వందనం కోత విధించారని, వితంతువులకు పెన్షన్ ఇవ్వడంలేదని సకాలంలో వేతనాలు ఇవ్వకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, అన్ని యాపులను ఒకేయాపు గా చేస్తామన్న ప్రభుత్వం ఇంతవరకు యాపుల జోలికి వెళ్లలేదని, తక్షణమే ఆ సమస్యను పరిష్కరించాలని, 3%స్త్ర% ఫోన్స్ సరిగా పనిచేయడం లేదని వాటి స్థానంలో 5%స్త్ర% ఫోన్స్ పంపిణీ చేయాలని,ప్రభుత్వం ఇచ్చేటటువంటి గౌరవ వేతనం ఇప్పుడు పెరుగుతున్నటువంటి ఇంటి అద్దెలు,నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతున్న చాలీచాలని జీతాలతో కుటుంబాలను గడుపుతూ, పిల్లల చదువులకు,ప్రభుత్వం ఇస్తున్నటువంటి 12 వేల లోపు జీతాలకు వారు ఏ విధంగా తమ కుటుంబాలని గడపాలని, సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి కనీస వేతనం 26 వేల వేతనాన్ని ఇవ్వకపోగా సంక్షేమ పథకాల కోత విధిస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే కూటమి ప్రభుత్వానికి పడుతుందని, వారు హెచ్చరించారు ఇప్పటికైనా రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ అందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ వినతి కార్యక్రమంలో మంజుల పరిమళ, సరిత, వరలక్ష్మి ,ఖతి జాబి పాల్గొన్నారు

## దోమల నివారణకు ప్రతిరోజూ మందులు పిచికారీ చేయండి.



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, జూన్16.**

నగరంలోని మురుగునీటి కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయించాలని కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని స్కావెంజర్స్ కాలనిలో పారిశుద్ధ్య పనులను కమిషనర్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా మందులు పిచికారీ చేయాలని అన్నారు. అలాగే స్కావెంజర్స్ కాలనిలో డ్రైనేజీ కాలువలు, రోడ్లు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అక్కడక్కడ రోడ్లపైన ఉన్న గుంతలను పూడ్చాలని అన్నారు. మురుగునీటి కాలువల్లో చెత్త తొలగించాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ సేతు మాధవ్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఏసిపి మూర్తి, డి.ఈ.రాజు, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

# తల్లికి వందనం పథకం ఒక చారిత్రత్మకం

- **విద్యా వ్యవస్థకు పెద్దపీఠ వేసిన చంద్రబాబు**
- **సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ**
- **చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం**
- **మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి జూన్ 16**



-: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాధికారం చేపట్టిన తర్వాత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యా వ్యవస్థకు పెద్దపీఠ వేశారని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు. సోమవారం మండల కేంద్రమైన పగిడ్యాల తోపాటు సంకిరేణి పల్లె గ్రామాలలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణీ చేస్తూ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ముందుగా చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం అనంతరం తల్లికివందనం ద్వారా లబ్ధి పొందిన లబ్ధిదారుల (విద్యార్థుల) కుటుంబాలతో కలిసి మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు ప్రభుత్వ పనితీరుపై ప్రజలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు .ఆంధ్రప్రదేశ్

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో అర్హత ఉన్న ప్రతి విద్యార్థికి తల్లికివందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది ఉంటే అంత మంది విద్యార్థులకు రూ.15 వేల రూపాయలు విద్యార్థి తల్లి అకౌంట్లో డబ్బులు జమ చేస్తామని చెప్పిన విధంగా డబ్బులు జమచేయడం ఒక చారిత్రత్మకం అన్నారు.

కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం ఇవ్వడం ద్వారా విద్యార్థుల తల్లిదండ్రులు తరపున కూటమి ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివ రాముడు ,ఎంపీడీవో సుమిత్రమ్మ, ఎంఈవో సుభాన్ టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర రెడ్డి, టిడిపి నాయకులు పుల్యాల రాజశేఖర్ రెడ్డి బొగ్గుల దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఉత్తేజిత దినపత్రిక


# వరుసగా రెండోరోజూ ఏఐజి ఆస్పత్రికి కెసిఆర్

జలుబు తదితర కారణాలతో వైద్య పరీక్షలు



**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వైద్య పరీక్షల కోసం వెళ్లారు. గత కొంత కాలంగా జలుబుతో బాధపడుతున్న కెసిఆర్ ఆరోగ్య పరీక్షల కోసం శనివారం ఉదయం ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. ఆయన వెంట కుటుంబసభ్యులు, మాజీ మంత్రి హరీష్ రావు, తదితరులు ఉన్నారు. శుక్రవారం కూడా ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్న
కెసిఆర్ మరోసారి ఆస్పత్రికి వెళ్లారు. వైద్య పరీక్షలు పూర్తి అయిన తర్వాత నందీనగర్‌లోని నివాసానికి వెళ్లనున్నారు. ఐదు రోజుల పాటు- నందీనగర్ నివాసంలో కేసీఆర్ ఉండనున్నారు. ప్రతీ రెండు నెలలకు ఒకసారి కేసీఆర్ ఆస్పత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుంటారు. గతంలో యశోదా ఆస్పత్రికి కేసీఆర్ తరచుగా వెళ్తుండేవారు. అయితే ఈసారి గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి వెళ్లారు. నిన్న సాయంత్రం ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసం నుంచి హైదరాబాద్ వచ్చిన కేసీఆర్.. ఏఐజీ ఆస్పత్రికి వెళ్లి వైద్యులను సంప్రదించారు. మళ్లీ ఈరోజు కూడా రావాల్సిందిగా వైద్యులు సూచించారు. వైద్యుల సూచనల మేరకు నేడు ఆస్పత్రికి వెళ్లి ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. గడిచిన ఏడాదిన్నర కాలంగా కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్‌లోని ఆయన నివాసంలోనే ఉంటు-న్నారు. అందుబాటు-లో ఉండాలని వైద్యులు చెప్పిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని నందినగర్‌లోనే ఉండనున్నారు. ఇక కాళేశ్వరం కమిషన్ విచారణకు ఈనెల 11న మాజీ సీఎం హాజరైన విషయం తెలిసిందే. ఆ సమయంలో
కూడా తనకు జలుబు ఉందని కమిషన్ చైర్మన్ పీసీ
ఘోష్‌కు చెప్పారు. ఓపెన్ కోర్టులో విచారణ వద్దని కేసీఆర్ కోరగా.. ఆయన వినతిని పరిగణలోకి తీసుకున్న కమిషన్ చైర్మన్ బహిరంగ విచారణను రద్దు చేశారు. ఇండోర్‌లోనే కేసీఆర్‌ను కమిషన్ ముఖాముఖిగా విచారించింది. ఇక అప్పటి నుంచి కూడా అనారోగ్యంతో కేసీఆర్ బాధపడు తున్నారు. ఈ క్రమంలో వైద్యపరీక్షల నిమిత్తం గచ్చిబౌలిలోని ఏఐజీ ఆస్పత్రికి మాజీ సీఎం కేసీఆర్ వెళ్లారు.

# నూనె శ్రీధర్ కేసులో కూపీ లాగుతున్న ఎసిబి

ఉన్నతాధికారి ఆదేశాలను బేఖాతర్ చేసినట్లు గుర్తింపు



హైదరాబాద్: అక్రమాస్తుల కేసులో అరెస్ట్ అయిన కాళేశ్వరం ఎస్ఈసీ నూనె శ్రీధర్ వ్యవహారంలో సంచలన అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. నూనె శ్రీధర్ వ్యవహారంలో మరి కొంతమంది ఇరిగేషన్ అధికారుల పాత్ర ఉన్నట్టుగా ఏసీబీ దర్యాప్తులో బయటపడింది. 2024 జూన్ 27న నూనె శ్రీధర్‌ను ఇరిగేషన్ చీఫ్ ఆఫీస్‌లో రిపోర్ట్ చేయాలని ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ రాహుల్ బొజ్జా ఆదేశించారు. అయితే ఇరిగేషన్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆదేశాలను కూడా నూనె శ్రీధర్ పక్కకు పెట్టినట్లు తెలుస్తోంది. ట్రాన్స్‌ఫర్ అయినప్పటికీ కూడా ఏడాది పాటు చొప్పదండిలోనే ఈఈగా శ్రీధర్ పని చేస్తున్నట్లు ఏసీబీ గుర్తించింది. ఈఎన్‌సీ అనిల్ ఆదేశాల మేరకే శ్రీధర్ అక్కడే పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నూనె శ్రీధర్‌కు ఈఎన్‌సీ అనిల్‌కు ఉన్న సంబంధాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. ఇరిగేషన్ చీఫ్‌గా ఉండి ప్రిన్సిపాల్ సెక్రటరీ చేసిన ట్రాన్స్‌ఫర్‌ను కూడా ఆపినట్టు- అనుమానాలు వ్యక్తమవు తున్నాయి. ఈ క్రమంలో నూనె శ్రీధర్‌ను కస్టడీకి తీసుకుని విచారించాలని ఏసీబీ నిర్ణయించింది. అలాగే ఈఎన్‌సీ అనిల్ పాత్రపైనా ఏసీబీ విచారణ జరిపే అవకాశం ఉంది. అక్రమాస్తుల కేసులో నూనె శ్రీధర్‌ను ఏసీబీ అరెస్ట్ చేయగా.. ఆయన చంచల్ గూడ జైలులో ఉన్నారు. శ్రీధర్‌కు సంబంధించిన అంశాలపై ఏసీబీ అధికారులు చాలా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఎవరెవరితో సత్సంబంధాలు ఉన్నాయి, ఇరిగేషన్ శాఖ అధికారులతో నూనె శ్రీధర్‌కు ఉన్న సంబంధాలు ఏంటి.. ఇతనికి ఎవరైనా సహకారం అందించారా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. ఈ సమయంలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇటీవల శ్రీధర్‌కు సంబంధించి సుమారు 20 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహించారు. ఈ సమయంలో కీలకమైన పత్రాలు, ఆస్తుల చిట్టాను స్వాధీనం చేసుకున్నారు. కొన్ని రోజుల క్రితం ఎంతో గ్రాండ్‌గా శ్రీధర్ తన కుమారుడి వివాహం జరిపించారు. హైదరాబాద్‌లో హల్దీ, సంగీత్ ఫంక్షన్లు నిర్వహించగా.. థాయిలాండ్‌లో వివాహం జరిపించారు. ఇందుకోసం శ్రీధర్ కోట్లు కుమ్మరించినట్లు తెలుస్తోంది. అయితే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న శ్రీధర్‌కు ఇంత భారీ మొత్తంలో ఆస్తులు, ఆదాయం ఎలా సమకూరింది.

## రక్తదాన ప్రోత్సాహంలో
# విశేష సేవలు

పెద్దపల్లి ఎసిపి గజ్జికృష్ణకు మోటివేటర్ అవార్డు

గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందచేత

పెద్దపల్లి: ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా బెస్ట్ మోటివేటర్ అవార్డు అందుకున్నారు. పెద్దపల్లి ఏసీపీగా గజ్జి కృష్ణ యాదవ్ పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు- చేయడంతో పాటు- రక్తదాతలను ప్రోత్సహించడం, ఆయన గతంలో చేసిన సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా, జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ- సిఫారసు మేరకు రాజ్ భవన్ వర్గాలు ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ సేవలను గుర్తించి, బెస్ట్ మోటివేటర్ అవార్డుకు ఎంపిక చేయడంతో ప్రజలకు విశేష సేవలు అందించిన పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ శనివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ కు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుతుంది



## కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా

**సిద్దిపేట:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెదక్ జిల్లాలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. శనివారం గజ్వేల్ మండలం రిమ్మనగూడ వద్ద ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తుంకుంట నర్సారెడ్డి, పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అలాగే సిద్దిపేట రంగదాంపల్లి వద్ద అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు మంత్రి వివేక్ వెంకటస్వామి నివాళులు అర్పించారు .
ఈ సందర్భంగా వివేక్ వెంకటస్వామి మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ శ్రేణులు మెదక్ జిల్లాలో ఇంతటి ఘనస్వాగతం పలకడం తనకు సంతోషంగా ఉందని అన్నారు. సన్నబియ్యం, నూతన రేషన్ కార్డుల మంజూరు వంటి కార్యక్రమాలతో ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై అపూర్వ స్పందన వస్తోందని ఉద్ఘాటించారు. వచ్చే ఎన్నికలనూ దృష్టిలో పెట్టు-కొని గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ జెండా ఎగిరే విధంగా ప్రణాళిక రూపొందించుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. కాంగ్రెస్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దామని అన్నారు. విభేదాలను పక్కన పెట్టి సమస్యలు పరిష్కారం చేసుకుందామని కోరారు. సిద్దిపేటలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని మాటిచ్చారు. ఇచ్చిన హామీలను నెరవేర్చుకుందాం, వారానికి ఒక్కసారి సిద్దిపేటకి వస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడించారు.

# బతుకులు బాగుపడేదెప్పుడు..?
## జర్నలిస్టులు సమాజానికి కళ్లూ కాళ్లూ..

గాలిలో కలిసిన కేసీఆర్ హామిలు..

ఆశలు రగిలించి, నీళ్లు పోసిన రేవంత్..

మౌనవ్రతంలో జర్నలిస్ట్ యూనియన్లు..

తమిళనాడు మాదిరి ఎందుకు కాదు?

నాడు అల్లం నారాయణ.. నేడు శ్రీనివాస్ రెడ్డి

జర్నలిస్టుల బతుకులు నిజంగానే చినిగిన చొక్కాల్లాంటివి.. బయట ఎంత తెల్లగా కనిపించినా, జేబులు ఖాళీగానే ఉంటాయి. వారి జీవితాలు కష్టాల కడలిలో (సముద్రంలో) కొట్టుకుపోతున్న చిన్న పడవలు. రోజూ సమాజంలోని అన్యాయాలను, అవినీతిని, అధికార దుర్వినియోగాన్ని బయటపెట్టేందుకు పాటుపడే జర్నలిస్టులు, తమ సొంత జీవితాల్లో మాత్రం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఇంటి అద్దె కట్టలేక, కుటుంబాన్ని పోషించలేక, ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతూ, తమ గొంతును సమాజం కోసం ఉపయోగిస్తారు కానీ, తమ బాధలు చెప్పుకునేందుకు గొంతు లేని వారిలా మిగిలిపోతున్నారు. నిజాయితీగా జర్నలిస్టులుగా పని చేసే వారి బతుకులు కుడితిలో పడ్డ ఎలుకలా మారింది. నాడు కేసీఆర్ ప్రభుత్వంలో అల్లం నారాయణ%'% నేడు రేవంత్ సర్కార్ లో శ్రీనివాస్ రెడ్డి ఇద్దరూ ప్రెస్ అకాడమీ చైర్మన్ లే.. వీళ్లిద్దరి బ్యాక్ రౌండ్ లెఫ్టిస్ట్ భావజాలమే.. అయినా.. జర్నలిస్టుల సమస్యలు సవాల్ చేస్తున్నాయి.

**గాలిలో కలిసిన కేసీఆర్ హామిలు..**

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ట్రిపుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇస్తామని పదేళ్లుగా మాటలు చెప్పారు. అయితే, ఆ మాటలు కేవలం ఓట్ల కోసం చేసిన వాగ్దానాలుగానే మిగిలాయి. సీనియర్ జర్నలిస్టులు, రిటైర్డ్ జర్నలిస్టులు ఇళ్ల కోసం ఎదురు చూస్తూ నిరాశతో అలమటిస్తున్నారు. కేసీఆర్ పాలనలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోగా, వారి గొంతును అణచివేసే ప్రయత్నాలు కూడా జరిగాయని ఆరోపణలు ఉన్నాయి.




**ఆశలు రగిలించి, నీళ్లు పోసిన రేవంత్..**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు, రేవంత్ రెడ్డి జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తామని, ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీల వర్షం కురిపించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత 38 ఎకరాల భూమిని జర్నలిస్టులకు కేటాయించినట్లు ప్రకటించారు, కానీ ఆ హామీలు ఇంకా పూర్తిగా నెరవేరలేదు. జర్నలిస్టులు ఇంటి ఆశతో ఉన్న నమ్మకం కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్ల పోసింది. రేవంత్ రెడ్డి మాటలు కేసీఆర్‌లాగే గాలిలో కలిసిపోయాయని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మౌనవ్రతంలో జర్నలిస్ట్ యూనియన్లు..**

రాష్ట్రంలో జర్నలిస్ట్ యూనియన్లు కూడా సమస్యల పరిష్కారంలో బలహీనంగా కనిపిస్తున్నాయి. ప్రముఖ జర్నలిస్ట్ యూనియన్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డికి ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి రావడంతో ఆ యూనియన్ నోరు మూగబోయిందని ఆరోపణలు ఉన్నాయి. ఇతర యూనియన్లు బలహీనంగా ఉండటం, ధర్నాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల జర్నలిస్టుల గొంతు మరింత బలహీనమైంది.

**తమిళనాడు మాదిరి ఎందుకు కాదు?**

20 ఏళ్లుగా జర్నలిస్టుగా పనిచేసి, 58 ఏళ్లు దాటిన వారికి పెన్షన్ పథకం అవసరమని జర్నలిస్టులు కోరుతున్నారు. తమిళనాడు ప్రభుత్వం ఇప్పటికే జర్నలిస్టులకు పెన్షన్, ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తోంది. తెలంగాణలో కూడా ఇలాంటి పథకాలు అమలు చేస్తే, జర్నలిస్టుల జీవితాల్లో కొంత ఆర్థిక భద్రత ఏర్పడుతుంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తమిళనాడు నుంచి స్ఫూర్తి తీసుకొని, జర్నలిస్టులకు పెన్షన్, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తే, వారి హృదయాల్లో చోటు సంపాదించవచ్చు.

**రాజకీయ సుడిగుండలో జర్నలిస్టులు?**

కొందరు జర్నలిస్టులు రాజకీయ పార్టీలకు అనుకూలంగా మారడం వల్ల కొన్ని పదవులు పొందుతున్నారు, కానీ నిజాయితీగా పనిచేసే జర్నలిస్టుల బాధలు మాత్రం వర్ణనాతీతంగా ఉన్నాయి. రాజకీయ అనుబంధాలు లేని వారు అద్దె ఇళ్లలో ఇబ్బందులు పడుతూ, ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు.

**జర్నలిస్టులు సమాజానికి కళ్లూ కాళ్లూ..**

జర్నలిస్టులు సమాజానికి కళ్లూ కాళ్లూ. వారి గొంతు బలంగా ఉంటేనే సమాజం నిజాలను తెలుసుకుంటుంది. కానీ, వారి జీవితాలు ఆర్థిక ఇబ్బందుల్లో, హామీల మాయలో కొట్టుకుపోతున్నాయి. కేసీఆర్, రేవంత్ రెడ్డి ఇద్దరూ హామీలు ఇచ్చి నీళ్లు పోశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి, తమిళనాడు లాంటి పెన్షన్ పథకాలు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య సౌకర్యాలు కల్పిస్తే, జర్నలిస్టుల జీవితాల్లో కొత్త వెలుగు వస్తుంది. లేకపోతే, ప్రజాస్వామ్య స్తంభంగా నిలిచే జర్నలిస్టుల గొంతు మరింత బలహీనమై, సమాజానికి నిజాలు చెప్పే శక్తి కోల్పోయే ప్రమాదం ఉంది.

# ముగ్గురు మంత్రులకు ఛాంబర్ల కేటాయింపు
## త్వరలోనే అధికారిక విధుల్లోకి మంత్రులు

**హైదరాబాద్:** తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన మంత్రులకు సచివాలయంలో చాంబర్ల ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ జీఏడీ చాంబర్ల కేటాయింపుపై ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల మంత్రివర్గంలోకి తీసుకున్న అడ్లూరి లక్ష్మణ్‌కు సచివాలయ మొదటి అంతస్తులో 13, 14, 15, 16 నంబర్ గదులు కేటాయించగా, మంత్రి వివేక్ వెంకటస్వామికి రెండో అంతస్తులో 20, 21, 22 నంబర్ గదులు లభించాయి. వాకిటి శ్రీహరికి రెండో అంతస్తులోనే 26, 27, 28
నంబర్ గదులు కేటాయించారు. ఇప్పుడు చాంబర్లు కేటాయింపుతో వీరు త్వరలోనే తమ శాఖల అధికారిక బాధ్యతలను స్వీకరించనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే వారికి శాఖల కేటాయింపులు కూడా పూర్తయ్యాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ అభివృద్ధి, గిరిజన, మైనారిటీ- సంక్షేమం, దివ్యాంగులు, వృద్ధులు, ట్రాన్స్‌జెండర్ల సాధికారత వంటి సామాజిక రంగాలకు సంబంధించిన కీలక శాఖలు అప్పగించగా, వివేక్ వెంకటస్వామికి కార్మిక, ఉపాధి, శిక్షణ, ఫ్యాక్టరీలు, మైనింగ్, జియాలజీ వంటి పారిశ్రామిక రంగాల శాఖలు లభించాయి. వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సేవల శాఖలు కేటాయించారు. ఈ నేపథ్యంలో సచివాలయంలో వీరికి కేటాయించిన కొత్త కార్యాలయాలు త్వరలో బిజీగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. కొత్త మంత్రులతో కార్యాలయాల్లో కార్యకలాపాలు ఊపందుకునే అవకాశం ఉంది.

# విమాన ప్రమాద బాధితులకు 25లక్షల తక్షణ సాయం

న్యూఢిల్లీ:విమాన ప్రమాద బాధితులకు ఎయిర్ ఇండియా సంస్థ తక్షణ ఆర్థిక సాయం ప్రకటించింది. మధ్యంతర సాయం కింద బాధితులకు రూ.25 లక్షలు ఇవ్వనున్నట్టు ప్రకటించింది. బాధితులకు గతంలో టాటా సన్స్ ప్రకటించిన రూ. కోటి ఆర్థిక సాయానికి ఇది అదనమని పేర్కొంది. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎయిర్ ఇండియా పోస్టు పెట్టింది. ఈ కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తాము అన్ని రకాలుగా అండగా ఉంటామని ఎయిర్ ఇండియా పేర్కొంది. బాధిత. కుటుంబాలకు సాయం కోసం క్షేత్రస్థాయిలో తమ బృందాలు కృషి చేస్తున్నాయని తెలిపింది. ఇందులో భాగంగానే మధ్యంతర ఆర్థిక సాయం ప్రకటించినట్టు- వెల్లడించింది. ప్రమాద ఘటన తమను ఎంతో కలచివేసిందని పేర్కొంది.

# బెయిల్ రావడంతో బోరుగడ్డ విడుదల

గుంటూరు:రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్ జైలు నుంచి విడుదలయ్యారు. అనిల్ పై రాష్ట్రవ్యాప్తంగా 50కిపైగా కేసులు నమోదయ్యాయి. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చెయ్యడంతో గుంటూరు, అనంతపురం జిల్లాలలో బోరుగడ్డపై కేసులు నమోదయ్యాయి. గుంటూరులో చర్చి వివాదంలో కర్లపూడి బాబూప్రకాష్ ను బెదిరించిన ఘటనపై కేసు నమోదు అయ్యింది. గతేడాది అక్టోబర్ లో బోరుగడ్డను పోలీసులు అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చడంతో రిమాండ్ విధించింది. దీంతో బోరుగడ్డను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అప్పటినుంచి బోరుగడ్డపై నమోదైన కేసులలో పోలీసులు వివిధ కోర్టులలో హాజరుపర్చారు. 2016లో పెదకాకాని సర్వేయర్ మల్లిఖార్జునరావును బెదిరించిన కేసులో గుంటూరు కోర్టు బెయిల్ మంజూరు చెయ్యడంతో గుంటూరు జిల్లా జైలునుంచి బోరుగడ్డ విడుదలయ్యారు.

# ఐదో అంతస్థునుంచి దూకి మహిళ ఆత్మహత్య

హైదరాబాద్: సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ఎర్రగడ్డలోని జనప్రియ అపార్ట్‌మెంట్‌లో నివాసముంటున్న ఓ మహిళ 5వ అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్టు- పోలీసులు తెలిపారు. శనివారం ఉదయం 8:30 గంటల సమయంలో ఈ సంఘటన జరిగింది. పోలీసులు ఇచ్చిన సమాచారం ప్రకారం... ఆత్మహత్య చేసుకున్న మహిళ పేరు కొక్కినీ శ్రావణి (30), ఆమె తిమ్మాపురం, ఏలూరు జిల్లా వాసిగా గుర్తించారు. . కొద్ది నెలల క్రితమే హైదరాబాద్‌కు వలసవచ్చి, జనప్రియ అపార్ట్‌మెంట్‌లో హౌస్ కీపింగ్ పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్టు- తెలుస్తోంది. ఆమెకు రెండేళ్ల కుమారుడు ఉన్నాడు. కుటుంబ కలహాలే ఆమె ఆత్మహత్యకు కారణమై ఉంటాయని పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్టు- పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ సంఘటనతో
అపార్ట్‌మెంట్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# కావ్యతో పెళ్లి వార్తల పుకార్లు
## ఖండించిన అనిరుధ్ రవిచందర్

చెన్నై: కావ్యా మారన్‌తో పెళ్లి అంటూ వస్తున్న పుకార్లను సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ ఖండించారు. ఇలాంటి వార్తలను ప్రచారం చేసే ముందు ఆలోచించాలని అన్నారు. అలాగే ఈ పుకార్లకు వెంటనే ముగింపు పలకాలని అన్నారు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు సీఈవోగా వ్యవహరిస్తున్న కావ్యా మారన్‌తో అనిరుధ్ కొంతకాలంగా రిలేషన్‌షిప్‌లో ఉన్నారని, త్వరలోనే పెళ్లి చేసుకోనున్నారని కోలీవుడ్ మీడియాలో వార్తలు రావడం హాట్‌టాపిక్ అయింది. సామాజిక మాధ్యమాల్లోనూ చర్చ జరిగింది. వీటిపై అనిరుధ్ స్పందించారు. 'పెళ్లా..? రూమర్స్ ప్రచారం ఆపండి' అంటూ సోషల్ మీడియా వేదికగా ఆ వార్తలను ఖండించారు. కావ్య.. సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్ కుమార్తె. ఐపీఎల్ మ్యాచ్‌ల సమయంలో మైదానంలో తనదైన హావభావాలతో పాపులర్ అయ్యారు. కళానిధి మారన్ నిర్మించిన 'జైలర్', 'బీస్ట్', 'రాయన్' తదితర చిత్రాలకు అనిరుధ్ సంగీతం అందించారు.

# శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్రకు రెడీ
## 19న స్పేస్ స్టేషన్‌కు ముహూర్తం ఖరారు

న్యూఢిల్లీ:ఇండియన్ ఆస్ట్రోనాట్ గ్రూపు కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతరిక్ష ప్రయాణానికి ముహూర్తం ఖరారైంది. జూన్ 19వ తేదీన ఆయన అంతరిక్ష ప్రయాణం చేయనున్నారు. ఫాల్కన్ 9 రాకెట్‌లో ఇంటర్‌నేషనల్ స్పేస్ స్టేషన్‌కు వెళ్లనున్నారు. అక్కడే 14 రోజుల పాటు ఉండనున్నారు. ఈ రాకెట్ గత నెలలోనే అంతరిక్షంలోకి వెళ్లాల్సి ఉండింది. అయితే, పలు కారణాల వల్ల ఐదుసార్లు ప్రయాణం వాయిదా పడింది. అన్ని అవరోధాలను దాటుకుని మరికొన్ని రోజుల్లో ఫాల్కన్ 9 అంతరిక్షంలోకి దూసుకెళ్లనుంది. ఫాల్కన్ 9 అంతరిక్ష ప్రయాణంపై ఇస్రో ఓ ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో.. 'ఫాల్కన్ 9లో లిక్విడ్ ఆక్సిజన్ లీకేజ్ సమస్య ఉందని గుర్తించాము. దాన్ని సరిచేశాము. జూన్ 19వ తేదీన ఫాల్కన్ అంతరిక్షంలోకి వెళ్లనుంది' అని పేర్కొంది. త్వరలో ఫాల్కన్ 9 రాకెట్‌లో అంతరిక్షంలోకి వెళుతున్న శుభాన్షు శుక్లాకు నాసా మాజీ ఆస్ట్రోనాట్ 64 ఏళ్ల డాక్టర్ విట్సన్ సాకారం అందిస్తున్నారు. డాక్టర్ విట్సన్‌కు 650 రోజులు అంతరిక్షంలో ఉన్న అనుభవం ఉంది. ఆమె శుభాన్షుకు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఒక వేళ శుభాన్షు విజయవంతంగా అంతరిక్షంలోకి వెళితే.. ఆయన పేరిట రికార్డు నెలకొననుంది. భారతదేశం నుంచి అంతరిక్ష ప్రయాణం చేసిన రెండో వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారు. 1984లో మొదటి సారి భారత్‌కు చెందిన రాకేష్ శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు.

# నైతరుతి మందగమనంతో వర్షాలు ఆలస్యం

హైదరాబాద్: ప్రస్తుత వాతావరణం చూస్తుంటే ఇంకా ఎండాకాలం ఉందా లేక వానాకాలమేనా అన్నట్లుగా ఉంది. రుతుపవనాలు వచ్చి పక్షం రోజులు దాటినా పూర్తిస్థాయిలో వర్షాలు కురియడం లేదు. వర్షాలు ముఖం చాటేయడంతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. తొలకరి రాక ఆలస్యం కావడంతో ఇప్పటికే దుక్కులు దున్ని విత్తనాలు వేసేందుకు రైతులు సిద్దంగా ఉన్నారు. కొన్నిచోట్ల పత్తి నాటుకున్నారు. దీంతో ఆ రైతుల్లో ఆందోళన తీవ్రం అవుతోంది. గత వారంరోజులుగా వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే మండుటెండలు, వడగాల్పులు చూస్తుంటే మరో వారం దాకా తొలకరి చిలకరించే పరిస్థితి కానరావడం లేదు. ఇప్పటికే నైరుతి తొందరగా వచ్చింది. అయినా సకాలంలో వర్ృషాలు కరియడం లేదు. దీంతో సాగు భూములకు నీరు లేక నెర్రెలు బారుతున్నాయి. తొలకరి వర్షాలతో విత్తనాలు మొలకెత్తాల్సిన సమయమిది. వర్షాలు లేకపోవడం వల్ల మొలిచిన మొక్కలు ఒక పక్క ఎండుతుండగా, మరో పక్క సాగు భూములు నెర్రులు పడుతున్నాయని రైతులు వాపోతున్నారు. కనీసం ఒక్క చినుకైనా గట్టిగా కురియకపోతే విత్తులు మురిగిపోవడం ఖాయంగా కనినిస్తోంది.మృగశిర కార్తె ప్రారంభంలోనే వర్షాలు కురియడం ఆనవాయితీ. అప్పుడే విత్తనాలు వేస్తారు. ఓ వైపు వ్యవసాయాధి కారులు హెచ్చరిస్తున్నా వినలేదు. దుక్కులు దున్ని చాలా మంది రైతులు విత్తనాలు నాటుకునేందుకు సమాయత్తం అవుతున్న తరుణంలో వర్షాలు లేకపోవడంతో రైతులు ఆకాశం వైపు ఆందోళనతో చూస్తున్నారు. ఇక మొలచిన మొక్కలను బతికించుకొనేందుకు రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతం. వర్షాధారంపైనే ఆధారపడిన రైతులు అష్టకష్టాలు పడుతన్నారు. ఖరీఫ్ ప్రారంభంలోనే అన్నదాతలకు కష్టాలు వెంటాడుతుండటంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. చాలాచోట్ల ఎక్కువ మంది రైతులు వాణిజ్య పంట అయిన పత్తి పంటనే సాగు చేస్తారు. వర్షాకాలం ప్రారంభంలోనే రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి ఖరీఫ్‌కు సిద్ధమయ్యారు.

# అయోధ్యలో రామదర్బార్ దర్శనం

**భక్తులకు అనుమతించిన ట్రస్ట్**



అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామాలయం మొదటి అంతస్తులో రామ దర్బార్ ప్రాణ ప్రతిష్ఠ అనంతరం తొలిసారిగా భక్తుల సందర్శనకు అనుమతిస్తున్నారు. శనివారం నుంచి భక్తులను రామ దర్బార్ సందర్శనకు అనుమతించాలని ట్రస్ట్ నిర్ణయం తీసుకుంది. దీంతో శనివారం సాయంత్రం 5-7, 7-9 గంటల మధ్య రెండు స్లాట్లలో రామ దర్బార్‌ను సందర్శించేందుకు పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించాలని నిర్ణయించిట్టు శ్రీ రామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్టు సభ్యులు అనిల్ మిశ్రా తెలిపారు. రామదర్బార్ ప్రతిష్ఠాపన జూన్ 5వ తేదీ ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజల అనంతరం మధ్యాహ్నం 1.25 నుంచి 1.40 గంటల మధ్య అభిజిత్ ముహూర్తంలో జరిగింది. రామాలయంలోని మొదటి అంతస్తులో రాముడు, సీత, లక్ష్మణుడు, భరతుడు, శత్రుఘ్నుడు, హనుమంతుడితో కూడిని రామదర్బార్ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ జరిగింది. వీటితోపాటు- ఆలయ ప్రాంగణంలో మరో ఏడు దేవాలయాల్లో విగ్రహాల ప్రాణప్రతిష్ఠ జరిగింది. రామ్‌లల్లా దర్శనం తరహాలోనే రామదర్బార్ దర్శనానికీ పాసులు జారీ చేస్తున్నామని అనిల్ మిశ్రా తెలిపారు. ప్రతి రెండు గంటలకు ఒక స్లాట్ ఉంటుందని, ఒక్కో స్లాట్‌కు 300 పాసులు జారీ చేస్తామని చెప్పారు. ఉదయం 7-9, 9-11, మధ్యాహ్నం 1-3, 3-5, సాయంత్రం 5-7, 7-9 వరకూ దర్శనం స్లాట్‌లు ఉంటాయని చెప్పారు.

# తల్లికి వందనం చూసి ఓర్వలేక విషప్రచారం

**వైకాపా తీరుపై మండిపడ్డ మంత్రి గొట్టిపాటి**



అమరావతి: తల్లులకు చేకూర్చే లబ్ది చూసి ఓర్వలేకే వైసిపి విషప్రచారం చేస్తుందని ఎపి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మండిపడ్డారు. పాఠశాలలు తెరచిన రోజే పుస్తకాలు, నాణ్యమైన విద్యా కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తల్లికివందనం కింద ఒక్కరోజులో విద్యార్థులకు రూ. 10 వేల కోట్ల లబ్ది ఓ రికార్డు అని అన్నారు. మంత్రి నారా లోకేష్ విసిరిన సవాల్ స్వీకరించే ధైర్యం వైసిపిలో ఒక్కరికైనా ఉందా? అని ప్రశ్నించారు. నిన్నటి దాకా వైసిపి సైకోలు మహిళలను కించపరిచారని, ఇప్పుడు తల్లులు ఆనందంగా ఉండడం చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. రంగులు, బొమ్మల పిచ్చితో గత పాలకులు విద్యా వ్యవస్థను నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తు, టీచర్ల నియామకంపైనే కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

# పొదిలి రాళ్లదాడి కేసు

## మరో 15మంది అరెస్ట్

**ఒంగోలు:** ప్రకాశం జిల్లా పొదిలిలో ఈనెల 11న మాజీ సీఎం జగన్ పర్యటనలో మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి జరిగిన కేసులో మరో 15మందిని అరెస్ట్ చేశారు. రోడ్డు పక్కన నిరసన తెలిపిన మహిళలపై రెచ్చిపోయిన వైకాపా కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడి చేశారు. ఈ కేసులో ఇప్పటికే 9మందిని అరెస్టు చేయగా.. తాజాగా మరో 15 మందిని అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. మరి కొందరు పరారీలో ఉన్నట్టు చెప్పారు. జగన్ కార్యక్రమానికి పోలీసుల అనుమతి పొందడంతో పాటు-, కార్యక్రమాన్ని నిర్వహించిన దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల అనుమతి ప్రకారం కార్యక్రమం నిర్వహించలేదని, బారికేడ్లు తొలగించుకొని కార్యకర్తుల చొచ్చుకెళ్లడం, ర్యాలీలో క్రమశిక్షణ పాటించకపోవడం తదితర కారణాలు చూపుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చి సమాధానం చెప్పాలని బూచేపల్లికి శుక్రవారం నోటీ-సులు జారీ చేశారు. కానీ, ఆయన సమాధానమివ్వలేదు. బూచేపల్లి అందుబాటు-లో లేకపోవడంతో పరారయ్యారంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. సోషల్ మీడియాలో వచ్చిన వార్తలను దృష్టిలో పెట్టు-కొని బూచేపల్లి ప్రకటన విడుదల చేశారు. తాను ఎక్కడికీ పారిపోలేదని.. తన పిల్లలను చూసేందుకు హైదరాబాద్ వెళ్లానని, పోలీసుల వద్దకు వచ్చి వివరణ ఇస్తానని పేర్కొన్నారు.




# ఆధార్ అప్‌డేట్ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ: ఆధార్ అప్‌డేట్ చేసుకునే వారికి భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఉడాయ్ మరోమారు వెసలుబాటు కల్పించింది. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇచ్చిన గడువును మరోసారి పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. సంబంధిత డాక్యుమెంట్లను ఉచితంగా అప్‌లోడ్ చేసుకునేందుకు ఇచ్చిన గడువు జూన్ 14వ తేదీతో. .ముగియనుండగా ఉడాయ్ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా శనివారం వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లక్షలాది మంది ప్రజలకు ప్రయోజనం చేకూరుతోందని స్పష్టం చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఉచితంగా ఈ డాక్యుమెంట్లను అప్ లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ డేటాబేస్‌లో ప్రస్తుతం.. కచ్చితమైన సమాచారాన్ని ఉంచేందుకు ఆధార్ హోల్డర్లకు ఉడాయ్ ఈ అవకాశం కల్పిస్తోంది. గుర్తింపు పొందిన ఆధారాలు, చిరునామాకు సంబంధించిన పత్రాలను ఆన్‌లైన్‌లో ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అనుమతిస్తోంది. వివాహం కావడం.. ఉన్నత చదువులు, తదితర కారణాల వల్ల కొందరు వేర్వేరు ప్రదేశాలకు మారుతూంటారు. అలాంటి వారికి ఇది ఉపయుక్తంగా ఉండనుంది. మరోవైపు ఆధార్ తీసుకుని పదేళ్లు పూర్తయ్యి ఉంటుందో వారు కూడా తమ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని గతంలో ఉడయ్ సూచించిన సంగతి తెలిసిందే.

# అంతర్జాతీయ యోగాను విజయవంతం చేయాలి

**యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న రఘురామ**



భీమవరం: అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల పాటు యోగాంధ్ర పేరుతో మాసోత్సవాలను ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ప్రతీ జిల్లాలో ప్రజలు రోజూ యోగాసనాలు వేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తున్న యోగాంధ్రలో రాజకీయ నాయకులు, అధికారులు, పోలీసులు కూడా పాల్గొని యోగాసనాలు చేస్తున్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లాలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో డిప్యూటీ-స్పీకర్ రఘురామకృష్ణంరాజు పాల్గొన్నారు. జిల్లాలోని కాళ్ల మండలం పెదఆమిరంలో యోగాంధ్ర 2025 కార్యక్రమం నిర్వహించారు. యోగా కార్యక్రమంలో డిప్యూటీ- స్పీకర్ పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా రఘురామ మాట్లడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే యోగాంధ్ర కార్యక్రమం ఏపీ రాష్ట్రంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద ఎత్తున నెలరోజుల పాటు యోగా శిక్షణ నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 21న వైజాగ్ సముద్రం ఒడ్డున ప్రపంచ స్థాయిలోనే నిలిచిపోయేలాగా ప్రణాళిక చేస్తున్నారని తెలిపారు. రెండు కోట్ల మంది యోగాకు రిజిస్టర్ అవుతారు అనుకుంటే, రెండు కోట్ల 20 లక్షల మంది రిజిస్టర్ అయ్యారన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 8,50,000 మంది యోగా రిజిస్టర్ చేసుకున్నారని చెప్పారు. భారతదేశంలోనే యోగా అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తొచ్చేలాగా యోగాంధ్ర 2025ని విజయవంతం చేయాలని డిప్యూటీ- స్పీకర్ రఘురామకృష్ణంరాజు పిలుపునిచ్చారు. ఈ యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొని యోగాసనాలు వేశారు. ఇదిలావుంటే ఈనెల జూన్ 21న విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ యోగా డేలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ , సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. విశాఖలో జరిగే యోగా దినోత్సవ వివరాలను ఇప్పటికే కేంద్ర ఆయూష్ మంత్రి ప్రతాప్ రావ్ జాదవ్ వెల్లడించారు. 45 నిమిషాల పాటు యోగా కార్యక్రమం ఉంటుందని.. ప్రధాని మోదీ ప్రసంగం తర్వాత కార్యక్రమం ముగుస్తుందని తెలిపారు.



యోగా కార్యక్రమ ఏర్పాట్లను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యవేక్షిస్తున్నారని వెల్లడించారు. అంతేకాకుండా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో జరిగే యోగా కార్యక్రమాలు లైవ్ ప్రసారం జరుగుతుందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు.

# డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసం



శ్రీకాకుళం: డిజిటల్ అరెస్టు పేరుతో సైబర్ మోసాలకు పాల్పడిన ముఠాను శ్రీకాకుళం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ. 6లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు-చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ వివేకానంద కేసు వివరాలను వెల్లడించారు. డిజిటల్ అరెస్ట్ చేశామని శ్రీకాకుళానికి చెందిన ఓ లేడీ డాక్టర్ నుంచి రూ. 13.50లక్షలు దోచుకున్నారని డీఎస్పీ చెప్పారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. మరో ముగ్గురు నిందితుల కోసం గాలిస్తున్నట్టు- తెలిపారు. నిందితులంతా కేరళ రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించామన్నారు. డిజిటల్ అరెస్ట్ అనే పక్రియ పోలీసుశాఖలో ఉండదన్నారు. ప్రజలు ఇలాంటి సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# మహిళలను అవమానించేలా వైసిపి నేతల తీరు

**ఒక్కరికి బెయిల్ వస్తే...ఏదో సాధించామన్నట్లు బిల్డప్**

**తల్లికి వందనంపైనా నేతల దుష్ప్రచారం**

**మండిపడ్డ మంత్రి కొలుసు పార్థసారథి**



అమరావతి:మహిళలను అవమానపరిచేలా వైసీపీ నేతలు వ్యవహారిస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో చాలామంది వైసీపీ నేతలకు బెయిల్ దొరకటం లేదని చెప్పారు. శనివారం అమరావతిలో మంత్రి కొలుసు పార్థసారథి మీడియాతో మాట్లాడారు. కేవలం ఓ వ్యక్తికి బెయిల్ దొరికితేనే అంతా బాగున్నట్లుగా వైసీపీ నేతలు ప్రవర్తించటం హాస్యాస్పదంగా ఉందని విమర్శించారు. కూటమి సర్కార్ ఏడాది పాలనలో తమకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సూపర్ సిక్స్ పథకాలను ఏడాది పాలనలో అమలు చేశామని ఉద్ఘాటించారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో పెట్టుబడి దారులు ఏపీ నుంచి పారిపోయారని మంత్రి కొలుసు పార్థసారథి విమర్శించారు. విద్యావిధానం పటిష్ట పరిచేందుకు విద్యార్థులకు స్కిల్ డెవలప్ చేస్తున్నామని అన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళల సర్వతోముఖాభివృద్ధి సాధ్యమని అన్నారు. తల్లికి వందనం పథకాన్ని ప్రపంచంలో ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. తల్లికి వందనంలో భాగంగా ఎంతమంది పిల్లలు ఉన్నా పథకం అమలు చేశామని తెలిపారు. వైసీపీ అమ్మబడికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పిందని.. పిల్లలందరికీ ఇస్తామని చెప్పి ఒక్కరికే ఇచ్చిందని గుర్తుచేశారు. ప్రతిపక్షం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీకి రాని ప్రతిపక్ష పార్టీ దేశంలో కేవలం వైసీపీనేనని విమర్శలు చేశారు. తల్లికి వందనంలో రూ. 2 వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటు-న్నారని వైసీపీ నేతలు అన్నారని.. ఈ విషయంలో లోకేష్ సవాల్‌కి సిద్ధమా అంటే వారు
పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. రూ. 34 వేల కోట్లు- ఏడాదిలో పెన్షన్ కిందా ఇచ్చామని చెప్పారు. వైసీపీ హయాంలో ఏ పథకాలు ఇచ్చారో తెలుసుకోవాలని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి రూ. 1.04లు ఇచ్చామని గుర్తుచేశారు. జగన్ హయాంలో కేవలం రూ. 64 వేలు మాత్రమే ఇచ్చారని.. పిల్లల భవిష్యత్ గురించి ఆలోచించారా అని మంత్రి పార్థసారథి ప్రశ్నించారు. 'కూటమి పాలనలో తల్లికి వందనం, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ ఇస్తున్నాం. మా ప్రభుత్వంలో పిల్లలను చదివించి, వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటు-న్నాం. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నాం. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేధించలేదు. గత వైసీపీ ప్రభుత్వం అవగాహన రాహిత్యంతో పని చేసింది. కూటమి పాలనలో 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. పిల్లలకు మంచి భవిష్యత్ ఇస్తాం. ఆ రెండు వేల రూపాయలను పాఠశాలలకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం ఖర్చు చేస్తాం. అశోక్ లేలాండ్, అమర్ రాజా లాంటి సంస్థలు ఏపీ నుంచి వెళ్లిపోయాయి. గత జగన్ ప్రభుత్వంలో చేసిన రూ. 10 లక్షల కోట్ల అప్పులకు.. మా ప్రభుత్వంలో వడ్డీలకే వేల కోట్లు- చెల్లిస్తున్నాం. పోలవరాన్ని ధ్వంసం చేశారు. అమరావతి రాజధాని అని మూడు రాజధానులని చట్టం చేసిందే వైసీపీ. పోలవరం ప్రాజెక్టు 2027లోగా పూర్తి చేస్తాం. 87 లక్షల మంది ఉంటే 45 లక్షల మందికే ఎందుకు అమ్మవడి ఇచ్చారు'.

# రక్తదానం నిండు ప్రాణాలు కాపాడుతుంది

**రక్తదాన శిబిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా**



**విజయవాడ:** సాటి మనిషికి అందించే సాయం ఏదైనా గొప్పదే. అదే ఓ నిండు ప్రాణాన్ని కాపాడే సాయం అయితే దాని విలువ మరింత పెరుగుతుంది. రక్తదానం కూడా అలాంటి సాయమే అని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ- అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీషా పేర్కొన్నారు. అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ-ఆధ్వర్యంలో కొండపల్లిలోని బీపీసీఎల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం అనేకమంది రోగులకు నూతన జీవితాన్ని ప్రసాదిస్తుందని అభిప్రాయపడ్డారు. దీనివల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయని ఆయన అన్నారు. ఈరోజు ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు-చేయడం పట్ల ఆయన అభినందించారు. రక్తం ఇవ్వండి ఆశ కల్పించండి అనే అంశంతో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇచ్చిన పిలుపునకు స్పందించి ఎన్టీఆర్ జిల్లాలో సొసైటీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తం ఇచ్చి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడండి అని కలెక్టర్ పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ సొసైటీ- వైస్ చైర్మన్ డాక్టర్ వెలగా జోషి మాట్లాడుతూ అత్యవసర సమయంలో అవసరమైన రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా ఎన్టీఆర్ జిల్లాలో జరగకుండా ఉండటానికి రెడ్ క్రాస్ తరఫున అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. అన్ని రకాల బ్లడ్ నమూనాలు సేకరించి అందుబాటులో ఉంచుతామని, అత్యవసర సమయంలో
రెడ్ క్రాస్ ద్వారా రక్తాన్ని అందుబాటు-లో ఉంచి మనిషి విలువైన ప్రాణాన్ని కాపాడటానికి తమవంతు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు .దీనికి జిల్లా కలెక్టర్ పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు .ఈ కార్యక్రమంలో బిపిసిఎల్ నుంచి ఆదిత్య కుమార్ వర్మ, వనము లోహిత్, వేణుగోపాల్ స్వరాజ్, రామ్ టేకే హాజరయ్యారు. రెడ్ క్రాస్ సొసైటీ- తరఫున చిట్టిబాబు, డాక్టర్ మదన్ హాజరయ్యారు ..ఈ శిబిరంలో 24 మంది బీపీసీఎల్ సిబ్బంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మొక్కనాటారు

# నా ఇంటికి నన్నే పోనివ్వరా



అనంతపురం: తాడిపత్రికి తనని పోలీసులు వెళ్లనివ్వడంలేదని తాడిపత్రి మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి పెద్దారెడ్డి మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలను ఆంధ్రప్రదేశ్ పోలీసులు పాటించడంలేదని ధ్వజమెత్తారు. తాడిపత్రిలో టిడిపి నేత జెసి ప్రభాకర్ రెడ్డి కనుసన్నల్లో ఖాకీలు చేస్తున్నారని విమర్శలు చేశారు. శనివారం ఉదయం తాడిపత్రికి వెళు_న్న పెద్దారెడ్డిని యల్లనూరు మండల తిమ్మంపల్లి గ్రామ శివారులో వాహనాలను పెట్టి పోలీసులు అడ్డుకోవడంతో పెద్దారెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే తాడిపత్రి పర్యటన పలుమార్లు వాయిదా వేసుకున్నానని, తాడిపత్రిలో సొంతిళ్లు ఉందని, తన ఇంటికి తాను వెళ్తానంటే పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. తాడిపత్రిలో టిడిపి గుండాలు కత్తులు, కటారాలతో సంచరిస్తున్నారని విమర్శలు గుప్పించారు. తాడిపత్రిలో ఐపిఎస్ అధికారి విధులు నిర్వహిస్తున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. తాడిపత్రిలో గంజాయి, అక్రమ దందాలు కొనసాగుతున్నాయని, తాను తాడిపత్రికి వెళ్తే అక్రమ దందాలు సాగవని జెసి ప్రభాకర్ రెడ్డి భయపడుతున్నారని పెద్దారెడ్డి దుయ్యబట్టారు. విశాఖపట్నంలో ప్రధాని నరేంద్ర మోడీ పర్యటన ఉండడంతో తనకు రక్షణ కల్పించలేమని ఎస్పి జగదీష్ తెలిపారన్నారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వెళ్తే ఆయనకు భద్రత కల్పించాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.











# ఈ ఐటెమ్స్ ఫ్రిడ్జ్‌లో అస్సలు పెట్టొద్దు..

నేటి కాలంలో ఫ్రిజ్‌ని కామన్‌గా వాడుతున్నారు. అయితే, ఇందులో కొన్ని వస్తువులు పెట్టడం అంత మంచిది కాదు. అవేంటో చూద్దాం.

ఫ్రిజ్‌ని మనం ఆహార పదార్థాలు స్టోర్ చేసేందుకు వాడతాం. దీని వల్ల ఆహార పదార్థాలను ఎక్కువ రోజులు వాడుకోవచ్చు. అయితే, కొన్ని పదార్థాలు ఫ్రిజ్‌లో పెట్టకపోవడమే మంచిది. అవేంటో చూద్దాం.

చిన్నారులలో ఉండే భయాలు, ఫోబియాలను పోగొట్టడం ఎలా?



బ్రెడ్.. బ్రెడ్‌ని కూడా చాలా మంది ఫ్రిజ్‌లో పెడుతుంటారు. ఇలా చేసినప్పుడు స్టార్చ్ విచ్ఛిన్నమవుతుంది. దీని వల్ల బ్రెడ్ త్వరగా ఆరిపోతుంది. అలా కాకుండా ఉండాలంటే బ్రెడ్‌ని ఫ్రిజ్‌లో పెట్టకపోవడమే మంచిది.




నూనెలు.. తేనె, వెజిటేబుల్, ఆలివ్, కొబ్బరి, ఇతర వంట నూనెలలానే ఫ్రిజ్‌లో త్వరగా గట్టిపడిపోతాయి. కాబట్టి, వీటిని కూడా ఫ్రిజ్‌లో పెట్టకపోవడమే మంచిది.

వెల్లుల్లి.. చల్లని ఉష్ణోగ్రతలు కూడా వెల్లుల్లిని మృదువుగా చేస్తాయి. వెల్లుల్లి రుచిని మారిపోతుంది. కాబట్టి, వీటిని కూడా ఫ్రిజ్‌లో పెట్టకపోవడమే మంచిది. దీని వల్ల ఇబ్బందిగా మారుతుంది.

తాజా మూలికలు.. తులసి, రోజ్‌మేరీ, థైమ్ వాటి రుచిని నాశనం చేసి వాటిని పొడిగా చేస్తాయి. కాబట్టి, వీటిని ఫ్రిజ్‌లో అస్సలు పెట్టకూడదు.



టమాట.. టమాటల్ని కూడా ఫ్రిజ్‌లో పెడితే వాటి రుచి, ఆకృతి పాడైపోతుంది. కాబట్టి, వాటిని ఫ్రిజ్‌లో పెట్టకూడదు. బయటే వాటిని స్టోర్ చేయొచ్చు.

ఉల్లిపాయలు.. మొత్తం ఉల్లిపాయల్ని ఫ్రిజ్‌లో నిల్వ చేయకపోవడం మంచిది. ఇందులోని తేమ కారణంగా ఉల్లిపాయలు మెత్తగా మారతాయి.

బంగాళాదుంపలు.. బంగాళాదుంపలని కూడా మిగతా కూరగాయల్లా ఫ్రిజ్‌లో పెట్టకూడదు. దీని వల్ల అందులోని పిండి పదార్థాలు విచ్ఛిన్నమవుతాయి. దీంతో చక్కెర కంటెంట్ పెరిగి ఆరోగ్యానికి అస్సలు మంచిది కాదు. కాబట్టి, వీటిని ఫ్రిజ్‌లో పెట్టకపోవడం మంచిది.

కాఫీ.. కాఫీ స్టోర్ చేసే విధానంపై కూడా దాని రుచి ఆధారపడి ఉంటుంది. అందుకే, దీనిని ఫ్రిజ్‌లో పెట్టకుండా బయటే వెలుగు రాని చోట ఓ కంటెయినర్‌లో పెట్టడం మంచిది. దీని వల్ల దాని రుచి, తాజాదనం పోకుండా ఉంటుంది.



# కాల్షియం లోపిస్తుంది..!

మన శరీరం మొత్తం ఎముకలపైనే ఆధారపడి ఉంటుంది. కండరాలకు దన్నుగా నిలుస్తూ శరీరానికి స్థిరమైన ఆకారాన్ని కల్పించేవి ఎముకలే. ఇవి మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలను రక్షిస్తాయి. ఎముకలలో ఎర్ర రక్త కణాలు తయారవుతాయి, ఇవి రక్తం తయారీకి సహాయపడతాయి. ఎముకలు కలిసి కీళ్లను ఏర్పరుస్తాయి. వాటికి సరైన నిర్మాణాన్ని అందిస్తాయి, తేలికగా కదలటానికి, చురుకుగా ఉండటానికి ఎముకలు బలంగా ఉండటం ఎంతైనా అవసరం. మొత్తంమీద, ఎముకలలో ఎలాంటి లోపం ఉన్నా.. మొత్తం శరీరానికే భారంగా మారుతుంది. ఎముకలు ఆరోగ్యంగా, దృఢంగా ఉండేందుకు అవసరమైన అత్యంత ముఖ్యమైన పోషకం కాల్షియం. మన శరీరంలో దానంతట అది కాల్షియం తయారు చేసుకోలేదు. మనం తీసుకునే ఆహారం, సప్లిమెంట్ల ద్వారానే కాల్షియంను పొందాలి. మన డైట్‌లో సరిపడా కాల్షియం తీసుకోకపోవడం, కాల్షియం శోషణకు ఆటంకం కలగటం వల్ల.. కాల్షియం లోపం తలెత్తే అవకాశం ఉంది. నివేదిక ప్రకారం కొన్ని ఆహార పదార్థాలు.. శరీరంలో కాల్షియం శోషణను అడ్డుకుంటాయని స్పష్టం చేసింది. అవి ఎక్కువగా తీసుకుంటే.. కాల్షియం లోపం తలెత్తే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు.

మాంసం, హై ప్రొటీన్ ఫుడ్స్.. ఎముకల ఆరోగ్యానికి ప్రోటీన్ చాలా అవసరం, కానీ ప్రోటీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల ఎముకలకు హాని జరిగే ప్రమాదం ఉంది. ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారం అధికంగా తింటే.. శరీరంలో కాల్షియం లోపం ఏర్పడుతుంది. మీ ఎముకలను దృఢంగా ఉంచుకోవడానికి ప్రొటీన్, కాల్షియం రెండూ ఉండే ఆహారాలను మీ డైట్‌లో ఎక్కువ చేర్చుకోండి. పాల ఉత్పత్తులలో ఈ పోషకాలు రెండూ ఉంటాయి.

బీన్స్.. బీన్స్‌లో కాల్షియం, మెగ్నీషియం, ఫైబర్, ఇతర పోషకాలు ఉంటాయి. ఈ పోషకాలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అయితే, బీన్స్‌లో ఫైటేట్స్ అనే పదార్థాలు కూడా ఎక్కువగా ఉంటాయి. బీన్స్‌లోని కాల్షియాన్ని గ్రహించే, శరీరం సామర్థ్యాన్ని ఫైటేట్స్ అడ్డుకుంటాయి. మీరు బీన్స్‌ను ఒక గంటపాటు నీటిలో నానబెట్టి, ఆపై వాటిని మంచినీటిలో ఉడికిస్తే.. ఫైటేట్ స్థాయిలను తగ్గించవచ్చు.

ఉప్పు.. ఉప్పు ఎక్కువగా తింటే.. శరీరంలో కాల్షియం లోపం తలెత్తుతుందని నిపుణులు చెబుతున్నారు. ఉప్పులో సోడియం ఉంటుంది.. ఇది శరీరంలోని కాల్షియాన్ని క్షీణింపజేస్తుంది, ఎముకల నష్టానికి దారితీస్తుంది. మీ ఎముకలను ఆరోగ్యంగా, దృఢంగా ఉంచుకోవడానికి తక్కువ ప్రాసెస్ చేసిన ఆహారాలు, ప్యాక్ చేసిన ఆహారాలు, ఉప్పు తక్కువగా తీసుకోవాలి. రోజుకు 2,300 మిల్లీగ్రాముల కంటే ఎక్కువ సోడియం తీసుకోవద్దు.




పాలకూర.. బచ్చలికూర వంటి ఆక్సలేట్ (ఆక్సాలిక్ యాసిడ్) అధికంగా ఉండే ఆహారాల నుంచి మీ శరీరం కాల్షియంను సరిగ్గా గ్రహించలేదు. చిక్కుళ్లు, కొన్ని దుంప కూరల్లోనూ ఆక్సలేట్స్ ఉంటాయి. ఈ ఆహార పదార్థాల్లో పోషకాలు అధికంగా ఉన్నప్పటికీ.. ఇవి ఎక్కువగా తింటే.. కాల్షియం లోపానికి దారితీస్తుంది.



గోధుమ ఊక.. బీన్స్‌లో ఉన్నట్లే గోధుమ ఊకలోనూ అధిక మొత్తంలో ఫైటేట్‌లు ఉంటాయి. ఇది శరీరం కాల్షియాన్ని గ్రహించకుండా నిరోధించగలదు. మీరు పాలు, 100% గోధుమ ఊక ఆహారం తిన్నప్పుడు.. మీ శరీరం పాలలోని కాల్షియంను గ్రహించలేదు. బ్రెడ్‌లో చాలా తక్కువ మొత్తంలో గోధుమ ఊక ఉంటుంది, ఇది కాల్షియం శోషణపై ప్రభావం చూపదు.



ఇవి కూడా.. ఆల్కహాల్ – అధిక మొత్తంలో ఆల్కహాల్ తాగడం వల్ల ఎముకలు దెబ్బతింటాయి. మద్యం వినియోగాన్ని పరిమితం చేయాలని నిర్ధారించుకోండి.

కెఫిన్ – కాఫీ, టీలలో కెఫిన్ ఉంటుంది, ఇది కాల్షియం శోషణను తగ్గిస్తుంది. రోజుకు మూడు కప్పుల కంటే ఎక్కువ కాఫీ తాగడం వల్ల కాల్షియం శోషణకు ఆటంకం కలుగుతుంది. ఎముకలను బలహీనంగా మారుస్తుంది.

కూల్ డ్రింక్స్ –కూల్ డ్రింక్స్, కోలాలు ఎముకలలోని కాల్షియంను తగ్గించి వాటిని బలహీనపరుస్తాయి.

కొన్ని కూరగాయలు – టమాటా, పుట్టగొడుగులు, మిరియాలు, బంగాళాదుంపలు, వంకాయ వంటి తాపజనక కూరగాయలు ఎముకలలో మంటను కలిగిస్తాయి, ఇది బోలు ఎముకల వ్యాధికి దారితీస్తుంది. ఇది పరిమితికి మించి తీసుకోవడం మంచిది

# ఈ డ్రింక్స్ తాగితే.. శరీరంలో టాక్సిన్స్ క్లీన్



మన దేశం లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా దీపావళి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. మీరు కూడా టపాసులు, బాంబులు పేల్చి సందడి చేసుకుని ఉంటారు. దీపావళి అంటే.. టపాసులే కాదు రకరకాల పిండి వంటలు, డ్రింక్స్, స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేసి ఉంటారు. ఇప్పుడు మీరు మీ రెగ్యులర్ రొటీన్‌కి తిరిగి రావాలి, అయితే పండుగ ఎఫెక్ట్స్ ఇంకా మీ ఉంటాయ్. బాణసంచా పొగ, కాలుష్యం కారణంగా శ్వాస సమస్యలు, చర్మ సమస్యలు వచ్చే అవకాశం ఉంది. అంతేకాదు, పండుగ ఆనందంలో తీసుకున్న చక్కెర, వేయించిన, ప్రాసెస్ ఫుడ్ కారణంగా.. జీర్ణసమస్యలు వచ్చే అవకాశం ఉంది. అందుకే, పండుగ తర్వాత మీ శరీరాన్ని డిటాక్స్ చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. మీ శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి కొన్ని డ్రింక్స్ సహాయపడతాయి.

గ్రీన్ జ్యూస్.. గ్రీన్ జ్యూస్.. ఎఫెక్టివ్ డిటాక్స్ డ్రింక్‌గా సహాయపడుతుంది. తాజా కూరగాయలు, ఆకు కూరలతో గ్రీన్ జ్యూస్ తయారు చేస్తారు. గ్రీన్ జ్యూస్‌లో విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, కాలుష్యం సంబంధిత నష్టం నుంచి ఊపిరితిత్తులను రక్షిస్తాయి. గ్రీన్ జ్యూస్‌లోని విటమిన్ చర్మ ఆరోగ్యానికి మేలు చేస్తుంది, దీర్ఘకాలిక నష్టం నుంచి రక్షణ ఇస్తుంది. బచ్చలికూర, కాలే, దోసకాయ, కొత్తిమీర వంటి కూరలతో.. గ్రీన్ జ్యూస్ తయారు చేసుకోండి. దీపావళి తర్వాత ఈ జ్యూస్ తాగితే.. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్స్ తొలగుతాయి.




కొబ్బరి నీళ్లు.. కొబ్బరి నీరు శరీరాన్ని హైడ్రేటింగ్‌గా ఉంచుతాయి, ఊపిరితిత్తులతో సహా శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడానికి సహాయపడుతుంది. మీరు రోజూ కొబ్బరి నీళ్ల తాగితే.. ఊపరితిత్తులు డిటాక్స్ అవుతాయి. కొబ్బరి నీళ్లలోని విటమిన్ సి శరీరంలో రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది, ప్రకాశవంతమైన చర్మాన్ని ప్రోత్సహిస్తుంది. కొబ్బరి నీళ్లలో విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. అవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. దీని హైడ్రేటింగ్ లక్షణాలు మీ సిస్టమ్ నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపడానికి తోడ్పడతాయి.



గోల్డెన్ మిల్క్.. గోరువెచ్చని పాలలో పసుపు వేసుకుని రోజూ తాగితే.. శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్స్ తొలగుతాయి. పసుపులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు.. ఊపిరితిత్తులను డిటాక్స్ చేస్తాయి. పసుపు పాలలోని ఔషధ గుణాలు.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి రక్షిస్తాయి. ఇందులో ఉండే యాంటీఆక్సిడెంట్లు వయసు మళ్లిన ఛాయలు కనిపించకుండా చేస్తాయి.

అల్లం, నిమ్మ టీ.. పండుగ సెలబ్రెషన్స్ తర్వాత.. మీ శరీరాన్ని డిటాక్స్ చేయడానికి నిమ్మ, అల్లం టీ సహాయపడుతుంది.




# కళ్ళకి కాటుక పెడుతున్నారా..

ప్రతి అమ్మాయి కూడా మేకప్ వేసుకుంటుంది. ఇందులో కాటుక కూడా ఓ భాగమే. కళ్ళ అందాన్ని పెంచడంలో కాటుక ముందుంటుంది. దీనిని చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకూ ఇష్టపడతారు. దీనిని రోజూ అప్లై చేస్తే సమస్య వస్తుందని చెబుతారు. కాటుక అప్లై చేస్తే స్కిన్‌పై ఎలాంటి ప్రభావం ఉంటుందో చూద్దాం.

కంటి చుట్టూ ఉన్న చర్మం.. కాటుక కళ్ళకి అప్లై చేయడం వల్ల కళ్ళ అందం రెట్టింపు అవుతుంది. కానీ, అప్లై చేశాక కొన్ని తప్పులు చేయొద్దు. ఇది కళ్ళ చుట్టూ ఉన్న చర్మంపై ఎఫెక్ట్ చూపిస్తుంది. ఇతర భాగాలతో పోలిస్తే కళ్ళ చుట్టూ ఉండే చర్మం మరింత సున్నితంగా, మృదువుగా ఉంటుంది. ప్రతి రోజూ అప్లై చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవా లి. ఇలా వద్దు.. కాటుక అప్లై చేశాక రాత్రి పడుకునే ముందు దీనిని క్లీన్ చేయాలి. అలానే పడుకుంటే ఇది కళ్ళ చుట్టు ఉన్న చర్మంలోకి లోతుగా చొచ్చుకుపోతుంది. కాటుకలో జింక్, ఐరన్, లెడ్ ఆక్సైడ్ వంటి పదార్థాలను వాడాతారు. ఇవి సరిగ్గా క్లీన్ చేయకపోతే డార్క్ సర్కిల్స్ వచ్చే అవకాశం ఉంది. అందుకే, కచ్చితంగా రాత్రి దీనిని ని క్లీన్ చేయడం చాలా ముఖ్యం. మీరు వాజెలిన్‌తో కూడా కాటుకని క్లీన్ చేయొచ్చు. దీనికోసం మీ చేతికి కొద్దిగా వాజెలిన్ తీసి కాటుక ఉన్న ప్రాంతంలో అప్లై చేసి సున్నితం గా మసాజ్ చేయండి. ఇప్పుడు కాటన్ ప్యాడ్ సాయంతో దీనిని క్లీన్ చేయండి. క్లెన్సింగ్ మిల్క్.. మేకప్ క్లీన్ చేయడా నికి మీరు క్లెన్సింగ్ మిల్క్‌ని ఎలా వాడతారు. అలాగే కళ్ళ చుట్టూ ఉన్న కాటుకని క్లెన్సింగ్ మిల్క్‌తో క్లీన్ చేయొచ్చు. ఇందుకోసం ముందుగా కాటన్ ప్యాడ్‌పై క్లెన్సింగ్ మిల్క్ అప్లై చేసి తర్వాత కంటి చుట్టూ సున్నితంగా మసాజ్ చేయండి. కాటుకని క్లీన్ చేసేందుకు రోజ్ వాటర్ కూడా బెటర్. ఇది మేకప్‌ని తీసేయడమే కాకుండా చర్మంపై మెరుపుని కూడా తీసుకొస్తుంది. కాబట్టి, రోజ్‌వాటర్‌తో కూడా కాటుకని క్లీన్ చేయొచ్చు.

# ఈ గింజలు రోజూ తీసుకుంటే..



అలివ్ విత్తనాలు.. వీటిని హలీమ్ విత్తనాలు, గార్డెన్ క్రెస్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటి గురించి చాలా తక్కువమందికి మాత్రమే తెలిసి ఉంటుంది. అలివ్ విత్తనాలు చిన్నగా, ఎర్రరంగులో ఉంటాయి. ఈ చిన్నచిన్న విత్తనాల్లో.. ఐరన్, ఫోలేట్, విటమిన్ సి, ఇ, ఎ, ఫైబర్, ప్రోటీన్ వంటి పోషకాలు అధికంగా ఉంటాయి. అలివ్ విత్తనాల్లోని పోషకాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. వీటిని మన రోజూవారీ ఆహారంలో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు.. అలివ్ విత్తనాల్లో.. ఫైబర్, ప్రొటీన్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు నిండుగా ఉంచుతాయి. మీ ఆకలి కోరికలను, అతిగా తినకుండా కంట్రోల్‌లో ఉంచుతాయి. మీ డైట్‌లో అలివ్ విత్తనాలు చేర్చుకుంటే.. మీ బరువు కంట్రోల్‌లో ఉంటుంది. అలివ్ విత్తనాల్లో మెండుగా ఉండే ప్రొటీన్.. కండర ద్రవ్యరాశిని మెరుగుపరుస్తుంది, హెల్తీగా బరువు తగ్గడానికి సహాయపడుతుంది.

నెలసరి టైమ్‌కు వస్తుంది.. హలీమ్ గింజల్లో హార్మోన్ పాత్రను పోషించే ఈస్ట్రోజెన్ ఫైటోఈస్ట్రోజెన్ ఉంటుంది, ఇది మీ పీరియడ్స్ సక్రమంగా వచ్చేలా చేస్తాయి. అలివ్ విత్తనాలు.. పెల్విక్ ప్రాంతంలో, గర్భాశయం చుట్టూ రక్తప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది, తర్వార నెలసరి టైమ్‌కు వచ్చేలా చేస్తాయి. మీకు నెలసరి సక్రమంగా రాక ఇబ్బంది పడుతుంటే.. హలీమ్ విత్తనాలు మీ డైట్‌లో చేర్చుకోండి.


రోగనిరోధక శక్తి మెరుగుపడుతుంది.. అలివ్ గింజల్లో ఫ్లేవనాయిడ్స్ (యాంటీ ఆక్సిడెంట్లు), ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, సి, ఇ వంటి పోషకాల్ను అధికంగా ఉంటాయి. ఇవి రోగనిరోధకశక్తిని మెరుగుపరచడానికి సూపర్ ఫుడ్‌గా పనిచేస్తాయి. ఇవి మిమ్మల్ని ఇన్ఫెక్షన్లు, అంటువ్యాధుల నుంచి రక్షిస్తాయి. జ్వరం, జలుబు, గొంతు నొప్పి వంటి ఇన్ఫెక్షన్లను నివారించే.. యాంటీమైక్రోబయల్ గుణాలు అలివ్ విత్తనాల్లో ఉన్నాయి.

రక్తలేమి దూరం చేస్తుంది.. మహిళలు, చిన్నారులు.. రక్తలేమి సమస్యతో ఎక్కువగా ఇబ్బంది పడుతుంటారు. రక్తలేమి సమస్యను దూరం చేయడానికి.. అలివ్ గింజలు సహాయపడతాయి. వీటిలో ఐరన్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది శాఖాహారం కాబట్టి, నాన్ హీమ్ ఐరన్ కూడా ఇందులో ఉంటుంది. రోజూ ఒక అలివ్ లడ్డూ తినడం వల్ల మహిళల్లో హిమోగ్లోబిన్ స్థాయిలు మెరుగుపడతాయి. రక్తహీనత దూరం అవుతుంది. హలీమ్ గింజలు చల్లిన సిట్రస్ పండ్లను తింటే, మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.



క్యాన్సర్ ముప్పు తగ్గుతుంది.. అలివ్ విత్తనాలలో యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ కార్సినోజెనిక్ లక్షణాలు ఉంటాయి. ఈ గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటోస్టెరాల్స్ మెండుగా ఉంటాయి. ఫ్రీ రాడికల్స్ నుంచి.. మీ శరీర కణాలను రక్షిస్తాయి. ఇది సహజ కెమోప్రొటెక్టివ్ ఏజెంట్ పాత్రను పోషిస్తుంది, క్యాన్సర్ పెరుగుదలను నివారిస్తుంది. అలివ్ విత్తనాలలో గ్లూకోసినోలేట్స్ అనే సమ్మేళనం ఉంటుంది, ఇది క్యాన్సర్ అభివృద్ధి, విస్తరణను నిరోధిస్తుంది.





# పాక్‌లో దంగల్‌ను అందుకే విడుదల చేయలేదు

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ వైవిధ్యమైన సినిమాలతో ప్రేక్షకులని ఎంతగా అలరిస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అమీర్‌ఖాన్ దర్శకత్వం వహించడంతో పాటు- ప్రధాన పాత్రలో రూపొందిన తారే జమీన్ పర్ 2007లో విడుదలై సంచలన విజయం సాధించింది.. ఇప్పుడు ఈ చిత్రానికి సీక్వెల్‌గా రూపొందించిన సినిమా సితారే జమీన్ పర్ . 2018లో స్పానిష్ ఛాంపియన్స్ మూవీ ఆధారంగా హిందీలో రూపొందించిన ఈ సినిమాకు దివ్య నిధి శర్మ కథ అందించగా . ఆర్.ఎస్. ప్రసన్న దర్శకత్వం వహించాడు. ఈ మూవీని అమీర్ ఖాన్ స్వయంగా నిర్మించాడు. జెనీలియా దేశ్‌ముఖ్ కీలక పాత్ర పోషించింది. జూన్ 20న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. గత కొద్ది రోజులుగా మూవీ ప్రమోషన్స్ తో బిజీగా ఉన్న అమీర్ ఖాన్ ఆసక్తికర విషయాలు పంచుకుంటు-న్నారు. ఆయన నటించిన బ్లాక్‌బస్టర్ మూవీ 'దంగల్' పాకిస్తాన్‌లో ఎందుకు విడుదల కాలేదన్న అంశంపై తాజాగా వివరణ ఇచ్చారు. పాక్ లో దంగల్ సినిమా విడుదల కావాలంటే వారు రెండు షరతులు పెట్టారు. మన జాతీయ గీతం, జాతీయ జెండాను మూవీ నుంచి తొలగించాలని అక్కడి సెన్సార్ బోర్డు చెప్పడంతో నేను దానికి ఏ మాత్రం అంగీకరించలేదు. గీతా ఫోగట్ మ్యాచ్ గెలిచిన సన్నివేశంలో భారత జెండాతో పాటు జాతీయ గీతం ఉంటుంది. ఆ రెండింటిని తొలగిస్తినే ఈ చిత్రానికి అనుమతి ఉంటుందని పాక్ సెన్సార్ చెప్పింది. దీంతో వెంటనే నేను మా సినిమా పాకిస్తాన్ లో విడుదల కాదని చెప్పాను. పాకిస్తాన్ విడుదలను రద్దు చేయడం వల్ల కలెక్షన్స్ విషయంలో కాస్త ప్రతికూల ప్రభావం పడుతుందని నిర్మాతలు నాతో చెప్పారు. అయినప్పటికీ, భారతదేశానికి వ్యతిరేకంగా ఉన్న దేనికీ మద్దతు ఇవ్వకూడదని స్పష్టంగా ఆరోజే చెప్పాను అని అమీర్ ఖాన్ అన్నారు. సినిమా విడుదల వల్ల డబ్బు వస్తుంది, కానీ దేశ ప్రయోజనాల విషయంలో మేము రాజీ పడం. దేశానికి వ్యతిరేకంగా ఏ నిర్ణయానికీ మేము ఒప్పుకోము. ఇది నా ఒక్క నిర్ణయమే కాదు, అందరం కూడా అదే అభిప్రాయంతో ఉన్నామని అమీర్ స్పష్టం చేశారు. 2016లో విడుదలైన 'దంగల్' చిత్రం భారత రెజ్లింగ్ చాంపియన్స్ అయిన ఫోగాట్ సిస్టర్స్ జీవితం ఆధారంగా రూపొందింది. ప్రపంచవ్యాప్తంగా ...2,000 కోట్లకు పైగా వసూలు చేసిన ఈ చిత్రం చైనాలో కూడా ఘన విజయం సాధించింది.

# క్రేజీ హీరోయిన్ శ్రీలీల బర్త్‌డే



రెండు సినిమాలకు సంబంధించి పోస్టర్ల విడుదల ప్రస్తుతం సౌత్ లో క్రేజీ హీరోయిన్‌గా దూసుకుపోతోంది శ్రీలీల. అనతి కాలంలోనే తన అందం, అభినయం, ఎనర్జీతో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ ముద్దుగుమ్మ జూన్ 14 తన పుట్టినరోజును జరుపుకుంది. ఈ సందర్భంగా శ్రీలీలకు పలువురు విషెస్ చెప్పారు. ఆమె నటిస్తున్న రెండు భారీ ప్రాజెక్టుల నుంచి బ్యాక్ టూ బ్యాక్ స్పెషల్ పోస్టర్స్‌ను విడుదల చేశారు నిర్మాతలు. ఇందులో 'ఉస్తాద్ భగత్ సింగ్' ఒకటి పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్‌లో ఆమె గ్లామర్‌తో పాటు డ్రస్సింగ్ ÷-టసైల్ కూడా ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంది. ఇక అలాగే.. మరోవైపు మాస్ రాజా రవితేజ 'మాస్ జాతార' మూవీ నుంచి కూడా బర్త్‌డే స్పెషల్ పోస్టర్ విడుదలైంది. ఇందులో శ్రీలీల మరోసారి ట్రెడిషనల్ లుక్‌లో కనిపించి ఫ్యాన్స్‌ను ఫిదా చేసింది. ఈ సినిమాలో ఆమె పాత్ర కు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు బయటకు రాలేనప్పటికీ, పోస్టర్ చూస్తేనే ఆమె పాత్ర పట్ల ఆసక్తి పెరిగింది. ఇక ఈ రెండు పోస్టర్లు బర్త్‌డే సందర్భంగా విడుదల కావడంతో శ్రీ లీల అభిమానులు సోషల్ మీడియాలో భారీగా పోస్టులు షేర్ చేస్తున్నారు. కాగా శ్రీలీల కెరీర్‌లో చిత్రాలు మరో మైలురాయిగా నిలవనున్నాయి.

# దర్శకుడిగా మారుతున్న కమెడియన్ రామకృష్ణ



టాలీవుడ్ కమెడియన్ రాహుల్ రామకృష్ణ దర్శకుడిగా మారనున్నారు. నటులు చాలామంది హీరోలుగా లేదా దర్శకులుగా మారుతున్నారు. ఇప్పటికే వేణు బలగం సినిమాతో దర్శకుడుగా మంచి పేరు సంపాదించారు. ఈ క్రమంలో రామకృష్ణ కూడా త్వరలోనే మెగాఫోన్ పట్టి ఒక చిత్రాన్ని తెరకెక్కించ నున్నారు. ఈ మేరకు ఆయన ప్రయత్నాలు మొదలుపెట్టారు. తాను దర్శకత్వం వహించనున్న తొలి ప్రాజెక్ట్‌కు సంబంధించి నటీమణుల ఎంపిక ప్రారంభించారు. ఇదే విషయాన్ని తెలియజేస్తూ ఎక్స్ వేదికగా శనివారం ఉదయం ఆయన పోస్ట్ పెట్టారు. దర్శకుడిగా నా తొలి ప్రాజెక్ట్.. మీలో ఎవరికైనా ఆసక్తి ఉంటే దయచేసి మీ షోరీల్స్, ఫొటోలను నా మెయిల్‌కు పంపించగలరని పేర్కొన్నారు. ఈ చిత్రానికి ఆయనే నిర్మాతగానూ వ్యవహరించనున్నట్లు- తెలుస్తోంది. షార్ట్ ఫిల్మ్స్‌తో నటుడిగా మారిన రాహుల్ రామకృష్ణ..'జయమ్ము నిశ్చయమ్మురా'తో పరిశ్రమకి ఎంట్రీ ఇచ్చారు. ఈ చిత్రానికి డైలాగ్ రైటర్‌గానూ వర్క్ చేశారు. 2017లో విడుదలైన 'అర్జున్ రెడ్డి' ఆయనకు గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ సినిమా తర్వాత ఆయన తెలుగులో 'భరత్ అనే నేను', 'చి.ల.సౌ.', 'గీత గోవిందం', 'కల్కి', 'బ్రోచేవారెవరురా', 'అల.. వైకుంఠపురములో..', 'జాతిరత్నాలు', 'ఓం భీమ్ బుష్' వంటి చిత్రాల్లో నటించి ప్రేక్షకులను అలరించారు.

# నటి కల్పికపై మరో కేసు

ప్రముఖ సినీ నటి కల్పిక గణేష్ మీద రోజుకో వార్త పుట్టుకోస్తోంది. తాజాగా ఆమె పై మరో కేసు నమోదయింది. అసలు విషయంలోకి వెళితే.. ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ లో అసభ్యకరమైన పదజాలం ఉపయోగించి తనను దూషించింది అంటూ బాధితురాలు కీర్తన పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇచ్చింది. ఆ÷-లనైన్ అబ్యూజింగ్ తో పాటు వేధింపులకు కూడా పాల్పడినట్లు ఆమె తన ఫిర్యాదులో తెలిపింది. ఇక సోషల్ మీడియాలో స్టేటస్ పెట్టు-కోవడంతో పాటు-, బాధితురాలికి మెసేజ్ పెట్టి కల్పిక చాలా వల్గర్‌గా మాట్లాడిందట. ఇన్ బాక్స్ మెసేజ్లను, స్టేటస్ పెట్టిన స్క్రీన్ షాట్‌లను పోలీసులకు బాధితురాలు కీర్తన చూపించింది. దీంతో హైదరాబాద్ సైబర్ క్రూమ్ పోలీసులు రంగంలోకి దిగి కేసు నమోదు చేసుకున్నారు.



# కుబే మూవీ టీజర్ విడుదలకు రంగం సిద్ధం

## హైదరాబాద్ వేదికగా నేడు గ్రాండ్ ఈవెంట్




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న పాన్ ఇండియా చిత్రం కుబేర టీజర్ విడుదలకు రంగం సిద్ధం అయ్యింది. హైదరాబాద్ వేదికగా ఆదవారం ఈవెంట్‌ను గ్రాండ్‌గా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. వచ్చే వారం రిలీజ్ కాబోతున్న కుబేర సినిమాపై ఆడియెన్స్‌లో ఉన్న ఎక్స్‌పెక్టేషన్స్ అన్నీ ఇన్నీ కావు. ఎప్పుడెప్పుడు సినిమా రిలీజవుతుందా అని ఉత్కంఠగా వేయిట్ చేస్తున్నారు.పాన్ ఇండియా లెవల్లో తెరకెక్కుతున్న ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ , అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్లపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్ రావు నిర్మిస్తుండగా. ఈ జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

# లిప్‌లాక్‌లకు తాను దూరం




'రోజా' మూవీతో సినీ ప్రియుల హృదయాలు గెలుచుకున్న నటి మధుబాల. ఆ తరవాత జెంటిల్‌మెన్, అల్లరి ప్రియుడు వంటి సూపర్ చిత్రాల్లో మధుబాల పేరు సంపాదించుకుంది. మధుబాల ప్రస్తుతం 'కన్నప్ప' కోసం వర్క్ చేస్తున్నారు. ప్రస్తుతం సహాయ నటి పాత్రల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోన్న ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ ఆరంభంలో ఎదుర్కొన్న పలు ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినప్పుడు నటిగా తాను కొన్ని షరతులు పెట్టుకున్నానని తెలిపారు. ఒక సినిమా కోసం తాను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చిందన్నారు. తీరా చూస్తే ఆ సన్నివేశాన్ని తొలగించారని వెల్లడించారు. స్కిన్ షో లేదా ముద్దు సన్నివేశాల్లో నటించడం నాకు నచ్చేది కాదు. అందుకే కథానాయికగా ఎంట్రీ ఇచ్చిన సమయంలోనే ఆయా సన్నివేశాల్లో నటించకూడదని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఆ కారణంతోనే చాలా సినిమాలు వదులుకున్నా. అయితే, ఓ సినిమా కోసం నేను ఆ రూల్ బ్రేక్ చేయాల్సి వచ్చింది.

# సిఎంతో సినీ పెద్దలతో భేటీ నేడే

22వ తేదీకి బదులు ఆదివారానికి మార్పు నేటి సాయంత్రంచంద్రబాబుతో ప్రముఖులు సమావేశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబుతో సినీ ఇండస్ట్రీ పెద్దల సమావేశం తేదీల్లో మార్పులు చేశారు. ఈ నెల 22వ తేదీకి బదులు ఆదివారం సీఎంతో భేటీ కావాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు సాయంత్రం 4గంటలకి అమరావతిలో సీఎం చంద్రబాబుతో తెలుగు సినీ పరిశ్రమ ప్రముఖులు భేటీ కానున్నారు. కాగా, ఈ సమావేశానికి పవన్ కళ్యాణ్ నేతృత్వం వహించబోతున్నారు. పవన్ కళ్యాణ్ సినిమా షూటింగ్ కోసం విదేశాలకు వెళ్లనున్నారు.. ఈ నేపథ్యంలో ఆదివారమే సినీ పెద్దల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ భేటీలో సినిమాల్లో తమకు ఎదురవుతున్న సమస్యలు, ఏపీలో షూటింగ్లకు పర్మిషన్, లొకేషన్ సమస్యలు, పన్నుల విధానం, సినీ పరిశ్రమ అభివృద్ధి



తదితర అంశాలపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఏపీలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం చంద్రబాబుతో సినీ పెద్దలు సమావేశం కావడం ఇదే మొదటిసారి. ఇప్పటి వరకు సినిమావాళ్లు సీఎంను కలవకపోవడంతో ఇటీవల పవన్ కళ్యాణ్ తీవ్రంగా మండిపడిన విషయం తెలిసిందే. అలాగే, ఏపీలో థియేటర్ల పరిస్థితి.. సదుపాయాలకు సంబంధించి సమగ్ర నివేదిక ఇవ్వాలని ఇటీవల సినిమాటోగ్రఫీ శాఖ ఆదేశాలు జారీ చేసింది. రంగంలోకి దిగిన అధికారులు.. థియేటర్లలో తనిఖీలు చేపట్టారు. మరోవైపు, రాష్ట్ర విభజన జరిగి 11 ఏళ్ళు అయినా పూర్తిగా సినీ ఇండస్ట్రీ రాలేదు.. కనీసం సింగిల్ షెడ్యూల్ సినిమా కూడా ఏపీలో తీయలేని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిణామాలతో ఈ సమావేశానికి మరింత ప్రాధాన్యత చోటు చేసుకుంది. కేవలం సినిమా టిక్కెటల్ ధరలు పెంచుకునే క్రమంలో మాత్రమే కలుస్తున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. ప్రభుత్వం ఏం చెబుతుంది, సినీ ప్రముఖులు ఏం కోరతారనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతుంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,